VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

702224

సంపుటి 16, సంచిక 6] విజయవాడ 29—3—1966 మంగళవారం [6 పేజీలు 10 పై

విశాలాంధ్ర
చందా వివరాలు

	పేజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

నిరసన సమ్మెకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కార్మికుల నిర్ణయం

బెంగుళూరు, మార్చి 28

1962 63, 64 సంవత్సరాలకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కంపెనీ తన ఉద్యోగులకు బోనస్ [illegible] 12 [illegible] సమ్మె చేసుటకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం నిర్ణయించింది.

జయప్రదంగా సాగుతున్న ఆర్.టి.సి. సమ్మె

జంటనగరాలలో వివిధ పరిశ్రమలలోని 20 వేల మంది కార్మికులతో గొప్ప సానుభూతి ప్రదర్శన

గుంటూరులో 20 వేల మంది పొగాకు కార్మికుల సమ్మె; 2వేల ఉద్యోగుల సంఘీభావ ప్రదర్శన

విజయవాడలో 'ఉద్యోగుల-కార్మికుల ఐక్యత'ను వ్యక్తంచేస్తూ ఆరువేలమందితో ఊరేగింపు

"ఆర్. టి. సి. కార్మిక ఐక్య శక్తి"తో రెండువేల బస్సులు పూర్తిగా బంద్

హైదరాబాద్, మార్చి 28

గత రాత్రి 12 గంటలనుంచి నిర్విఘ్నంగా జయప్రదంగా సాగుతున్న ఆర్. టి. సి కార్మికుల సమ్మెను బలపర్చుతూ హైదరాబాద్‌లో నేటి ఉదయాన వివిధ పరిశ్రమలకు చెందిన 20 వేల మంది కార్మికులు సంఘీభావ ప్రదర్శన జరిపారు.

ఆర్ టి. సి బస్సులు మొత్తం 2 వేలు నేడు మూలబడ్డాయి. రోజూ ఈ బస్సులపై 7 లక్షల ప్రయాణీకులు ప్రయాణం చేస్తుంటారు. ఆర్. టి. సి.కి రోజూ రు 9½ లక్షల రాబడి వస్తుంటుంది.

హిందమజ్దూర్ నాయకత్వంగల ఎలెక్ట్రిసిటీ, వాటర్‌వర్క్స్, పబ్లిక్ వర్క్స్ కార్మికులు మూడువేలమంది కూడా నేడు సమ్మె చేస్తున్నారు.

ఎ. పి. టి. యు. సి. కి చెందిన ఖుల్లాక 32 కార్మిక సంఘాల నాయకత్వంలోని అనేక వేల మంది కార్మికులు నేడు ఆర్. టి. సి. కార్మికుల సానుభూతిగా సమ్మె చేశారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో నిన్న అర్ధరాత్రి నుండి ఆర్. టి. సి. కార్మికుల సమ్మె ప్రారంభమైంది.

నగరంలో 5 డిపోలతోపాటు సెంట్రల్ వర్క్‌షాపు కూడా పూర్తిగా మూతపడింది. 15 వందలమంది పనిచేసేవర్క్‌షాపులోకేవలం 15 మంది మాత్రమేయీరోజు పనికి వెళ్ళారు. నగరవీధుల్లో ఒక్క ఆర్. టి. సి. బస్సుకూడా కన్పించడం లేదు.

ఈరోజు నగరంలోని ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్‌శాఖల కార్మికులుగూడా సమ్మె చేశారు.

ఐ. యన్. టి. యు. సి. నాయకత్వానికి చెంపపెట్టు

సమ్మె నూటికి నూరుపాళ్ళు సఫలం కావడంతో, ఆ సందర్భంలో తమదే పై చేయి అంటూ ఐ. యన్. టి. యు. సి. కి చెందిన శ్రీ జి. సంజీవరెడ్డి అయన అనుచరులు చేసిందంటూ వచ్చిన ప్రచార బంధారం బట్టబయలైంది.

వారి అధ్వర్యాన్ని బలాబల్ల కార్మికులో సర్వత్రా నిరసన వ్యక్తమౌతున్నది.

సంఘీభావ ప్రదర్శన

లోగడ తీసుకున్న నిర్ణయం మేరకు యీరోజు పురుషుడు 8 గంటలకు చార్మినార్ చౌరస్తా దుకాణంలో ఆర్. టి. సి సమ్మెకు బలపర్చుతూ యింకా సంఘాలకు చెందిన 20 వేల మంది కార్మికులు పెద్ద ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలు ఆర్. టి. సి. సమ్మెలో తమ సంఘీభావాన్ని వ్యక్తం చేసే నినాదాలతో నగర వీధులగుండా హోరెత్తాయి.

ప్రతిరోజు తెల్లవారే సరికల్లా బస్సులో, ప్రయాణీకులతో నందడిగావుండే నగర వీధులు యీ రోజు నిర్మానుష్యంగా నిర్మానిష్టంగా వుండడం కన్పిస్తున్నవి. బస్సులు లేవు. యన్. జి. ఓ. ఎ. అసోసియేషన్ బస్సులు, వారికిఅలోటు ప్రభుత్వం కేటాయించిన బస్సులు ఎలాగూ వుండవనే వుద్దేశంతోనేనని ప్రజలు భావిస్తున్నారు.

తెనాలిలో

రాత్రి 12 గంటలనుంచి ఇక్కడ ఆర్. టి. సి. సమ్మె శాంతియుతంగా జయప్రదంగా కొనసాగుతున్నది.

నేటి ఉదయం ఆర్. టి. సి కార్మికులు నినాదాలిస్తూ డిపోవద్ద శాంతియుతంగా ప్రదర్శనం జరిపారు.

ఈ రోజు మొత్తం 100 మంది కార్మికులు ఆర్. టి. సి. కి చెందిన 25 మంది మాత్రం బస్సులు నడిపారు. వీరు పోలీసుల సహాయంతో ప్రయాణీకులను తీసుకువచ్చారు.

ఈ విధంగా గ్రామాలకు బస్సులు నడిపారు. వారికి రక్షణ కల్పించడం జరిగింది.

స్థానిక యన్.టి.వి. ఆధ్వర్యంలో ఆదివారంనాడు జరిగిన సభలో ప్రసంగించిన వక్తలు ఆర్. టి. సి కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.

కరీంనగర్‌లో అపూర్వమైనసమ్మె: ఐక్య ప్రదర్శన

కరీంనగర్, మార్చి 28

కరీంనగర్‌లో నేడు ఎన్. జి. ఓ. లు ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు, మున్సిపల్, హైకోర్టు, ఆర్. టి. సి కార్మికులు నూటికి నూరుపాళ్ళు సమ్మెలో పాల్గొని చరిత్రను సృష్టించారు.

ప్రభుత్వపాలన స్తంభించిపోయింది. ఒక్క బస్సుకూడా డిపోనుంచి కదలలేదు.

ఉద్యోగులు కార్మికులమధ్య సంపూర్ణమైన ఐక్యత వ్యక్తమైంది.

కరీంనగర్‌లో కనీ వినీ ఎరుగనిరీతిలో జరిగిన ఐక్యప్రదర్శనలో వేలాది ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగసభలో కార్మికనాయకులు డాక్టర్ వెంకటరామారావు ప్రసంగించారు.

ప్రతిపక్ష నాయకులను అంధకారంలో ఉంచిన ముఖ్యమంత్రి

ఎన్. జీ. ఓ.లతో ఒప్పందం కుదుర్చుకొన్న తీరుపై శాసనసభలో శ్రీ పిల్లలమర్రి, శ్రీ తెన్నేటి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 28

యన్ జి. వో. ల కరువుభత్యం విషయంలో జరిగిన ఒప్పందాన్ని శాసనసభకు, ప్రతిపక్షానికి తెలియజేయకుండా రహస్యంగా వుంచినందుకు నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రికి నిరసన తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా తమకుకూడా కరువుభత్యం హెచ్చింపచాలని యన్. జి. ఓలు, తదితర ప్రభుత్వోద్యోగులు చేసిన డిమాండుపై, యన్ జి వోలలో ముఖ్యమంత్రి చేసుకున్న ఒప్పందాన్ని గురించి శాసనసభనాని, ప్రతిపక్షనాయకులనాని తెలియజేయకుండా ముఖ్యమంత్రి రహస్యంగా అట్టిపుంచినందుకు శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు నిరసన తెలియజేశారు.

నిన్నటి సమావేశం వాయిదా అయినపుడు ముందుగా, అప్పటి పరిస్థితిపై ప్రకటనచేయవలసిందిగా తాను ముఖ్యమంత్రిని అడగదలచుకుంటే, సంతోషంతో అంగీకరించినప్పటికీ శాసనసభకు సమాచారం తెలియజేయడానికి రెజిస్ట్రేషన్ బెంచీదాకా అవకాశం చూపారని ఎల్లలమర్రి చెప్పారు. రాత్రి అవసరాన్ని ఒప్పందం కుదిరినందువల్ల శాసనసభలో ప్రకటన చేయడం సాధ్యంకాకపోయినా, రేడియోద్వారాను, పత్రికలద్వారాను ఆ విషయం సభ్యులకు తెలియజేయవలసి వుండవలసిందని చెప్పారు. ఆ నిర్ణయం అంతముఖ్యమైనది అయితే, కనీసం ప్రతిపక్ష నాయకులకైనా పోస్టులో తెలియజేసివుండాల్సిందిఅనీ, మహాశయా అనుచితంగా ప్రభుత్వం ప్రతిపక్షం ఎలాగూ రిపోర్టులనాని. వారి ప్రాణాన్ని పణంగా పెట్టి ఎవరోకి తీసుకోవాలనుకుంటే వారిని అడిగి వుండవలసిందనీ అన్నారు.

అయితే శాసనసభలో నిన్న హామీ ఇవ్వడం జరిగిందనీ ఎన్. జి. వో. లు కరువుభత్యం హెచ్చింపుకు సంబంధించి ఒప్పందం విషయమై ఎలా వారం రోజులు తెలియజేయకుండా వుండిందో ప్రభుత్వం ఎన్. జి. వోలతో ఒప్పందాన్ని ఎలా ఫలం చేసేందుకు ప్రయత్నిస్తుందో చెప్పవలసిందిగా కోరారు.

ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. కార్మికులు ఆర్. టి. సి. కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. ఆ సమ్మెకు ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడవలసివుంది.

రాజ్యసభకు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ భద్రం ఎన్నిక

మిగతా 5 స్థానాలలో కాంగ్రెసు గెలుపు

హైదరాబాద్, మార్చి 28

ఆంధ్రప్రదేశ్ శాసనసభనుంచి రాజ్యసభకు నేడు జరిగిన రెండ్వాక్షిక ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఎమ్. వి. భద్రం, అయిదుగురు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికయ్యారు.

అవసరమైన మొదటి ఓట్ల వివరాలు ఇవి

సీలం సంజీవరెడ్డి (కాం) 50, జె. సి. నాగిరెడ్డి (కాం) 44, కోట అన్నయ్య (కాం) 40, కె. వి. మల్లికార్జునుడు (కాం) 40, ఎమ్ వి భద్రం (కమ్యూ) 40.

వీరు అయిదుగురు మొదటి దశ పోటీలో ఓట్లు తెచ్చుకుంటారనే నమ్మకం.

మిగతా ఇరవై అభ్యర్థులు అందరు మొదటి అప్పర్ అలీఖాన్ (కాం) 37 మొదటి ఓట్లు, మరియు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ హనుమంతరావు జనకుమిన్నయ్యకు 24 మొదటి ఓట్లు వచ్చాయి

శ్రీ సంజీవరెడ్డికి అవసరంగా వచ్చిన మొదటి ఓట్లు మరియు అప్పర్ అలీఖాన్‌కు వచ్చిన ఓట్లు కలవటంతో, ఆతనికి కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందాడు.

న్యూఢిల్లీ, మార్చి 26

జనవరి, ఫిబ్రవరి నెలలలో కేంద్ర హోం మంత్రి నందా మార్చి 30 వ తేదీ పార్లమెంట్ లోక్‌సభలో ప్రకటన చేస్తారు.

ఈ విషయాన్ని 6 వారాలలో తీర్మానాలు రోజులు వచ్చినట్లు స్పీకర్ చెప్పారు.

విజయవాడలో మూలపడిన బస్సులు: నిర్మానుష్యంగా వున్న బస్సుస్టాండ్ దృశ్యం

విజయవాడ, మార్చి 28

నిర్విఘ్నంగా, జయప్రదంగా, శాంతియుతంగా సాగుతున్న ఆర్. టి సి. కార్మికుల సమ్మెను బలపర్చుతూ నేటి సాయంత్రం ఇక్కడ పట్టణంలోని కార్మికులు, ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు మొత్తం ఆరు వేలమంది బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

"విప్లవంని నిలిచే ప్రభుత్వ విధానం నశించాలి" "ఆర్. టి. సి. కార్మిక ఐక్యత వర్ధిల్లాలి" ఆర్. టి. సి. ఎంప్లాయీస్‌కు "అదనపు కరువుభత్యం, బోనస్ యివ్వాలి" "ఉద్యోగుల - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి" వంటి నినాదాలతో నేటి సాయంత్రం ఆరు గంటలకు బస్సుస్టాండ్ వద్దనుంచి వేలాది కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులతో, ఉపాధ్యాయులతో కలసిన ఊరేగింపు బయలుదేరింది.

గత రాత్రి 12 గంటల నుంచి సమ్మె చేస్తున్న ఆర్. టి. సి. కార్మికులకు ఈ బ్రహ్మాండమైన సంఘీభావ ప్రదర్శన నూతన నోత్సాహాన్ని కలుగజేసింది.

ఐ ఎన్ టి. యు. సి. నాయకత్వం ఈ సమ్మెను విచ్ఛిన్నపర్చడానికి తంపెట్టిన వర్యలను స్థానిక ఐ. ఎన్. టి. యు సి. నాయకులు, సాధారణ సభ్యులు ప్రతిఘటిస్తూ, సమ్మెలో పాల్గొని, ఆర్. టి. సి. కార్మిక ఐక్యతను సాధించడంలో భాగస్వాములు కావడం మరొక ముదావహమైన విషయం.

బస్సుడిపోనుంచి బయలుదేరిన ఊరేగింపు పాత టౌన్ చేరేసరికి, అక్కడ మరికొన్ని వేలమంది ఎల్లిక్ వర్క్స్, మున్సిపల్, ఉపాధ్యాయులు ఊరేగింపులో కలిసారు.

విజయవాడ పట్టణంలోని వివిధ పరిశ్రమలలోని కార్మికులు, యన్. జి. వోలు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు కలసి, సమ్మె చేస్తున్న ఆర్. టి. సి. కార్మికులపట్ల సంఘీభావాన్ని ప్రదర్శిస్తూ, ముక్తకంఠంతో "ఉద్యోగులు-కార్మికులఐక్యత వర్ధిల్లాలి" అని నినాదాలు చేస్తూంగా, రోడ్డుకిరువైపులా నిలబడి, ఈ ప్రదర్శనను తిలకిస్తున్న వేలాది వారు హర్షధ్వనులతో పులకితమయ్యారు. వారి కళ్ళలో ఆనందోత్సాహాలు విరిగాయి. ప్రజలను పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి ఇలాంటి ఐక్యత ఒక్కటే

(మిగతా 5 వ పేజీలో)

ఉద్యోగులలో ఊరేగింపు జరిగింది

కర్నూలులో పూర్తి సమ్మె

కర్నూలు, మార్చి 28

కర్నూలులో 27 వ తేదీ రాత్రి 11 గంటలకు ఆంధ్ర ఇండస్ట్రీస్, గవర్నమెంటు ప్రెస్, ఆర్. టి. సి. కార్మికులు 300 మంది ఊరేగింపు జరిపి, కేంద్రప్రభుత్వం డి. ఎ.కు సరిసమానమైన కరువుభత్యం యివ్వాలని కోరుతూ నినాదాలు చేశారు.

ఆర్. టి. సి కార్మికుల సమ్మె గత అర్ధరాత్రినుంచి జయప్రదంగా సాగుతున్నది. ఐ. ఎన్ టి. యు. సి నాయకులు సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి జరిపిన ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయి.

మున్సిపల్ కార్మికులందరు సమ్మె చేస్తున్నారు.

ఆర్. టి. సి. డిపోవద్ద పెద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

ఎన్ జిఓ నాయకులతో ప్రభుత్వ ఒప్పందం

రూ. 7 నుంచి 40 వరకు డి.ఎ. పెంచడానికి ముఖ్యమంత్రి అంగీకారం

హైదరాబాద్, మార్చి 27

ఈ రోజు అర్ధరాత్రి ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డికి మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా యన్. జి. ఓ. ల కరువుభత్యం విషయమై ఒప్పందం కుదిరింది. దీని ఫలితంగా యన్. జి. ఓ. ల పని నిలుపుదల కార్యక్రమం రద్దయ్యింది.

ఈ ఒప్పందం వల్ల ఉద్యోగుల కరువుభత్యం రూ 7 నుంచి 40 రూపాయల వరకు పెరుగుతుంది.

ముఖ్యమంత్రికి ఉద్యోగుల ప్రతినిధులకు రాత్రి యీరోజు 1 గంటసేపు జరిపిన చర్చలు జరిగాయి.

ఆర్. టి. సి. కార్మికులకు బోనస్‌ను యిస్తామని కార్పొరేషన్ అధికారులు తుది తీర్పుతో ప్రకటించి, కరువుభత్యం విషయం ప్రస్తావించనందున అర్ధరాత్రి నుంచి 15 వేల మంది ఆర్. టి. సి. ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. (ఈవార్త పత్రికలు వేయబడ్డాయి)

ముఖ్యమంత్రికి ఎన్. జి. వోల ప్రతినిధులకు కుదిరిన ఒప్పందం ప్రకారం డి. ఎ. హెచ్చింపు ఈ దిగువ విధంగా వుంటుంది.

మూలవేతనం	పెంచిన డి. ఎ.
రు 81 నుండి	7.
90_140	13
150_209	16
210_320	20
321_399	25
400_600	30
601_1000	40

ఈ పెంచుదల ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

29 వ తేదీన సెలవుదినంగా ప్రకటించడానికి ప్రభుత్వం అంగీకరించింది అయితే

(మిగతా 5 వ పేజీలో)

కరువుభత్యం హెచ్చింపు వల్ల రు. 5.8 కోట్లు అదనపు ఖర్చు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 28

ప్రస్తుతం హెచ్చించిన కరువుభత్యంవల్ల ప్రభుత్వానికి 5.8 కోట్ల రూపాయలు అదనపు ఖర్చు కాగలదనీ, సిటీ కంపెన్‌సేటరీ అలవెన్సు ఖర్చు సు 15 లక్షలూనా అంచనాలేకలదనీ, ముఖ్యమంత్రి పత్రికలవారికి తెలియజేశారు. సు 300 లకు తక్కువవేతనం సంపాదించేవారికి మాత్రమే సిటీకంపెన్‌సేటరీ అలవెన్సు అందుబాటులోనికి వచ్చాయి. ప్రస్తుతం జరిగిన ఒప్పందం వల్ల సర్వవ్యక్తి వేతనసంపాదకులకు అలవెన్సు విషయం పరిశీలించి సవరణలేవీ చెప్పాలేదు. ఈ అదనపు ఖర్చు భరించడానికి రాష్ట్రానికి కేంద్ర సహాయం అందిస్తే, ఆ సహాయం ప్రస్తుతం అయిన ఖర్చుకంటే అధికంగా వుంటే, ఆ మిగులు ప్రాతిపదికగా తిరిగి అధికధరల అలవెన్సు హెచ్చింపబడుతుందని చెప్పారు.

రాజస్థాన్‌లో అరెస్టులు

'బంద్'ను భగ్నం చేయడానికి ప్రభుత్వం చర్య

జైపూర్, మార్చి 28

రాజస్థాన్‌లో వివిధ కార్మిక సంఘాల సంయుక్త కార్యవర్గం నాయకత్వాన రేపు జరుగబోయే "రాజస్థాన్ బంద్" ఉద్యమాన్ని దెబ్బ తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం నేటి మధ్యాహ్నం పలువురి ప్రముఖ నాయకులపై అరెస్టులు చేసింది.

రాష్ట్ర ఎన్నికల సోషలిస్టు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలలో కార్మికులకు బోనస్ యివ్వాలనీ, కరువుభత్యం పెంచాలన్న కోర్కెలను బట్టి ఈ "బంద్" ఆందోళన దేనికి.

స్మారక సభ

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, మాజీ శాసన సభ్యులు, మా నాన్నగారైన దర్శి లక్ష్మయ్యగారు 16—3—66 వ తేదీన స్వర్గస్థులైనారు. వారి తెనసపల్లి గారి, పెదకూరపాడులో 30—3—66 న స్మారకసభజరుగును. అదేరోజు సాయంత్రం స్మారకప్రతిష్ఠ జరుగును.

ఇట్లు,

దర్శి పానకాలరావు
" కోటేశ్వరరావు
" రాజశేఖర్
" రవీంద్రనాథ్

విశాలాంధ్ర

అధికారభాష

తెలుగును అధికార భాషగా గుర్తిస్తూ ప్రదేశ్ శాసనసభ చేసిన తీర్మానం, అతి ముఖ్యమైనది. ఎంతో ఆలస్యంగా నైనప్పటికీ ఈ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టడం, ఉర్దూకు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించవలెనా? కూడదా అనే వివాదంకూడా సమరస ధోరణిలో పరిష్కారం కావటం ముదావహం.

కాగా కేవలం బిల్లు ఆమోదించి నంతమాత్రాన చాలదు. అన్ని ప్రభుత్వ స్థాయిలలోనూ తెలుగును అధికార భాషగా చేసేందుకు విశ్వవిద్యాలయ స్థాయిలో సైతం తెలుగును బోధన భాషగా చేసేందుకు ప్రభుత్వం నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవాలి.

ఇందుకు ప్రథమ చర్యగా తెలుగు భాషాభివృద్ధికి, సాంకేతిక పదకోశం తయారీకి ఏర్పాట్లు కావించాలి. కీ. శే. కాశీశ్వరరావుగారి అధ్యక్షతన ఒక సాంకేతిక పదకోశం లోగడ తయారు చేయబడ్డది. ఆ పదజాలాన్ని ఆచరణలో పెట్టటమే తరువాయి.

విశ్వవిద్యాలయాల స్థాయిలో సైతం తెలుగును బోధనా భాషచేసినపుడుకాని నేడు ప్రదేశ్ శాసనసభ ఆమోదించిన బిల్లు సత్ఫలితాలు పూర్తిగా అమలు జరుగవు.

ఆంగ్లభాషలో ఉన్నత విద్యపొందిన ఉద్యోగి బృందంతో నేడు పరిపాలన కొనసాగుతున్నది. వీరికి తెలుగు భాషలో వ్యవహారాలు సాగించడం అలవాటుండదు. కనీసం వచ్చే తరం వారైనా తెలుగు భాషలో కనీస ప్రావీణ్యతపొందినవారైతేనేరాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయివరకు, తెలుగుకు అధికారభాషగా నేడు శాసన సభ కలిగించిన హోదా ఆచరణలో నిజమౌతుంది.

ఆధునిక విజ్ఞానశాస్త్రాల బోధనకు, పరిపాలనా నిర్వహణకు తెలుగుభాష వినియోగపడదనే అపవాదు ఒకటి ఆంగ్ల విద్యాధికులు ప్రచారంలోపెట్టిన భావం నేటికీ కొనసాగుతున్నది.

ఇది పూర్తిగా అసత్య మనటంలో సందేహంలేదు.

శతాబ్దాల తరబడి తెలుగుదేశంలో, సర్వవ్యవహారాలకు తెలుగు వినియోగించబడుతూ వచ్చింది. బ్రిటిష్‌వారి రాకతో ఈ పరిణామం తెగిపోయింది. 2 వేల సంవత్సరాల పైబడిన చరిత్ర ప్రగతిలో గత మూడువందల ఏండ్లుగా ఒక్క అడుగోడ నిర్మించబడ్డది. రాజకీయంగా ఈ అడుగోడ, స్వాతంత్ర్య సముపార్జనకో లొలిగిపోయినా, సాంస్కృతికంగా మాత్రం ఇంకా తొలగలేదు. ఇప్పుడు ప్రదేశ్‌శాసనసభ ఆమోదించిన బిల్లు ఇట్టి కృషికి ప్రాతిపదిక కావాలి.

మద్రాసువంటి కొన్ని రాష్ట్రాలు ఇదివరకే ఆయా ప్రాంతీయభాషలను అధికార భాషలుగా ఆమోదిస్తూ చట్టాలుచేసి ఉన్నాయి. కాని ఆ రాష్ట్రాలలో సైతం పరిపాలనా వ్యవహారాలు పూర్తిగా మాతృ భాషలోనే అన్నిస్థాయిలలోనూ జరగట మనే మార్పు ఇంకా రాలేదు. విశ్వ విద్యాలయాలలో నేటికీ ఆంగ్లమే బోధనాభాషగా కొనసాగుతూ ఉండటమే ఇందుకు కారణం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేసిన విశ్వవిద్యాలయచట్టాల సవరణలు, ప్రభుత్వానికి విశ్వవిద్యాలయాలపై విశేషాధికారాలు లభించాయి. ఈ అధికారాలను సమర్థించుకుంటూ ముఖ్యమంత్రి తెలుగును బోధనాభాషగా చేయటంపంటి అంశాలలో తపనతో విశ్వ విద్యాలయాధికారులు సహకరించటం లేదనీ,అందువలననే ఈ చట్టాలు అవసరమైనవని తెలియజేశారు.

అదే నిజమైతే, తెలుగును విశ్వ విద్యలయాల స్థాయిలో సైతం బోధనా భాషగా చేస్తూ ప్రభుత్వం ఎందుకు ఆదేశం ఇవ్వరాదు?

ఏదిఏమైనా, ఆలస్యంగానైనప్పటికి అధికార భాషగా తెలుగును గుర్తిస్తూ ప్రభుత్వం చట్టాన్ని చేయటం ముదావహం. ఇక ఈ చట్టం అమలు జరిపటానికి, విశ్వ విద్యాలయాల్లో సైతం తెలుగును బోధనాభాషగా చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

సైగాన్‌లో విద్యార్థి ప్రదర్శనలు

కై ప్రభుత్వాన్ని ఖండిస్తూ

సైగాన్, మార్చి 27

ప్రభుత్వ అర్థిక విధానాలను నిరసిస్తూ నిన్న సైగాన్‌లో విద్యార్థులు యువకులు ఒక పెద్ద ప్రదర్శన జరిపారు. 'కై నిరంకుశ పాలన నశించాలి', ప్రజా స్వామ్యం వర్ధిల్లాలి. అంటూ వారు నినాదాలు చేశారు.

ప్రదర్శన అనంతరం బౌద్ధమత కేంద్రంలో 8 వేలమంది ప్రజలు హాజరైన ఒక పెద్ద బహిరంగ సభ జరిగింది. వక్తలు ప్రభుత్వ అర్థిక విధానాలను అతి తీవ్రంగా ఖండిస్తూ ప్రసంగాలు చేశారు.

సైగాన్ తీరంలోఅమెరికా నౌకా సైన్యం

సైగాన్‌కు దక్షిణంగా 30 మైళ్ళ తీర ప్రాంతంలో గెరిల్లాలను మట్టుపెట్టేందుకు కంటూ, నిన్నటినుండి అమెరికన్ నౌకా సైన్యం దిగారంభించింది. అందులో వారికి గెరిల్లాలు మాత్రం ఎక్కడా కన్పించలేదు, ముందు జాగ్రత్తకోసం యీ 30 మైళ్ళ ప్రాంతంమీద విమానాల్లోనుండి ముందుగా బాంబులవర్షం కురిపించారు.

మెకాంగ్‌డెల్టా ప్రాంతంలో తమ సైనికులు శత్రువును చుట్టుముట్టుతున్నారనీ, యిప్పటికి 245 మంది గెరిల్లాలను చంపి చేశారని అమెరికన్‌వర్గాలవారు చెప్పుచుంటున్నారు.

భారత రైల్వేలకు ప్రపంచ బ్యాంకుచే 30 కోట్ల రుణం

బొంబాయి, మార్చి 26

భారత రైల్వేల పెట్టుబడి అవసరాలకు ప్రపంచ బ్యాంకు రు 30 కోట్లు రుణం యివ్వనున్నదని తెలియవచ్చింది.

భారత చేశంలో ప్రపంచ బ్యాంకు, ప్రపంచ అభివృద్ధి అసోషియేషన్‌ల పెట్టుబడులపై ప్రపంచ బ్యాంకు ప్రకటన చేస్తూ ఈ విషయాన్ని తెలిపింది.

భారత ప్రభుత్వ ప్రతినిధులలో యీ విషయమై వాషింగ్టన్‌లో త్వరలో చర్చలు ప్రారంభమవుతాయని కూడ ఆ ప్రకటన తెలిపింది.

భారత ఉక్కు పరిశ్రమ అభివృద్ధికిగాను ప్రపంచబ్యాంకు రెండు రుణాలు యిస్తుందని, అవి త్వరలోనే రంగానికి యిస్తుందని కూడ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భారతదేశానికి బ్యాంకు మొత్తం 972 మిలియను డాలర్లు అప్పు యిచ్చిందని, ప్రపంచ అభివృద్ధి సంస్థ 693 మిలియను డాలర్లు రుణాలు యిచ్చిందని ఆ ప్రకటన తెలిపింది.

తూర్పు జర్మనీ ప్రతినిధివర్గం స్వదేశానికి పయనం

న్యూఢిల్లీ, మార్చి 27

మనదేశంలో 5 రోజులుపాటు పర్యటించిన తూర్పు జర్మనీ ప్రభుత్వ ప్రతినిధివర్గం యీ రోజు సాయంత్రం స్వదేశానికి తిరిగి బయలుదేరి వెళ్ళింది.

ఢిల్లీ విమానాశ్రయంలో భారత వాణిజ్య శాఖ ఉపమంత్రి, విదేశాంగ శాఖ ఉన్నతోద్యోగులు కొందరు వారికి వీడ్కోలిచ్చారు.

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ఉపప్రధాని డాక్టర్ లిపావ్స్కీ వారి వెంట వచ్చిన ప్రతినిధి వర్గసభ్యులు భారత్-తూర్పు జర్మనీలమధ్య వాణిజ్యాభివృద్ధి బ.రా.నకోతమ దేశపు సభ్యత్వం గురించి, భారత ప్రభుత్వ నాయకులతో సంభాషణలు జరిపారు.

3 సం॥ ఇంజనీరింగ్ కోర్సుకు ప్రభుత్వ అంగీకారం

విద్యార్థి నాయకుని హర్షం

హైదరాబాద్, మార్చి 27

పాలిటెక్నిక్ విద్యార్థులు కోరినట్లుగా 3 సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

ఇందుకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. సుధాకరరెడ్డి హర్షం ప్రకటిస్తూ, వచ్చే విద్యాసంవత్సరం నుండే ఈ కోర్సును ప్రారంభించాలని కోరారు.

స్టూడెంట్సు యూనియన్‌కు విద్యార్థులే అధ్యక్షులుగా వుంటారనే, అంతర్ పాలిటెక్నికల్ విద్యార్థి సంఘాన్ని గుర్తించాలనే విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలని ఆయన డిమాండు చేశారు.

సమైక్యంగా పోరాడి విజయం సాధించిన పాలిటెక్నిక్ విద్యార్థులను ఆయన తన ప్రకటనలో అభినందించారు.

తూర్పు జర్మనీలో భారత వాణిజ్య ప్రతినిధి సంస్థ

ఏర్పాటుచేసే సూచన

న్యూఢిల్లీ, మార్చి 26

బెర్లిన్‌లో భారతదేశం ఒకరకమైన తన వర్తక ప్రతినిధి సంస్థ నెలకొల్పుచుంది, భారత వాణిజ్యమంత్రితో జరిపిన సంభాషణల ఫలితం అని అని తూర్పుజర్మనీ ఉపప్రధాని డాక్టర్ విల్‌హోల్‌స్కీ తెలిపారు.

పశ్చిమ జర్మనీ కక్షవాది విధానంతో యేమాత్రం పొత్తులేకుండా తూర్పు జర్మనీ పుర ప్రధాని, విదేశాంగ మంత్రి ఉల్బ్రాంగ్ కీస్ పట్టర్‌లు పశ్చిమ జర్మనీ శాంతి ప్రతిపాదనలపై వ్యాఖ్యానించారు.

తూర్పు యూరపు దేశాల యొక్క పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నాజీపంథాలో పోట్సడాం ఒప్పందాన్ని ధృవీకరిస్తున్నదని, జర్మోస్లో వేకియా విషయంలో మ్యూనిచ్ ఒప్పందం చెల్లనేరదని ప్రకటించిందని వారన్నారు.

కొన్ని పత్రికల కారణంగా పశ్చిమ జర్మనీ ప్రభుత్వం కాదు కక్షవాదులేనని ప్రకటించుచున్నారని, కాని వాస్తవానికి దీనికి విరుద్ధంగా వున్నాయని డాక్టరు కీస్ పెట్టరు అన్నారు.

లాసు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాపు రాస్‌తో జరిపిన చర్చ పూర్తిగా వున్నాయని, ఆయన తూర్పుజర్మనీ ప్రస్తుతపు అంగీకరించారని డా. హార్గరెట్ తెలిపారు.

యునైటెడ్ ఆర్ బి రిపబ్లిక్, తూర్పు జర్మనీలమధ్య నానాటికి సంబంధాలు బాగా పెరుగుతున్నాయని ఆమె తెలిపారు.

యూరపులో శాంతి భద్రతల ప్రమోషనాల చర్యల్లో రెండు జర్మనీలు పున్న పనే వాస్తవాన్ని గుర్తించక తప్పదని నేడిక్కడ జరిగిన భారత - తూర్పు జర్మనీ మైత్రీ సంఘ సమావేశంలో తూర్పు జర్మనీ పుర ప్రధాని తెలిపారు.

ఐ. రా. స. లో తూర్పుజర్మనీకి సభ్యత్వ మిస్తే, యూరపులోనూ, ప్రపంచంలోనూ శాంతి బలవత్తర మవుతుందని విదేశాంగశాఖ ఉపమంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఢిల్లీ చేయరు శ్రీ సూరుద్దీన్, లోక్ సభ డిప్యూటీ స్పీకరు శ్రీ కృష్ణమూర్తిరావు, అనేకమంది పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు.

మే 3వ వారంలో బొంబాయిలో ఎ. ఐ. సి. సి. సభ

బొంబాయి, మార్చి 26

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యాక్షుడు మే మూడవ వారంలో అఖిల భారత కాంగ్రెసు సమితి సమావేశం జరుగుతుందని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఈ సమావేశం ఉత్తర బొంబాయిలోని షాంసంతా హాలులో మే 21 న జరుగుతుందనీ, ఇదే హాలులో రెండు సంవత్సరాల క్రితం ఎ. ఐ. సి. సి. సభను కీ. శే. నెహ్రూ ప్రారంభించారని ఆయన తెలిపారు.

గుంటూరులో పప్పుధాన్యాల, కాయగూరల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పాత బియ్యం పొరక్కు స్థానికప్రజలు నానా ఇబ్బందులు పడుతూ వున్నారు.

ప్రభుత్వ బేకరీలకు పబ్లిక్ కార్పొరేషన్

న్యూఢిల్లీ, మార్చి 28

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, అహమ్మదాబాద్, కొచ్చిన్ నగరాలలో ఏర్పాటుచేయబోయే అఖిలభారత బేకరీలకు పబ్లిక్‌కార్పొరేషన్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆహార సహాయమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

బొంబాయితప్ప మిగతాచోట్ల ఏర్పాటు చేయబోయే బేకరీలలో ఒక్కొక్క దానిలో రోజుకు 85 వేల రొట్టెలు తయారు చేస్తాయి. ఒక్కొక్క రొట్టె 4 ఏండల గ్రాములుంటుంది. బొంబాయిలోని బేకరీ రోజుకు ఇటువంటి రొట్టెల్ని 70 వేలను తయారుచేస్తుంది.

ఈ బేకరీలకు అవసరమైన యంత్రాలను ఆస్ట్రేలియాలోనుండి వచ్చేనెలలో రానున్నవని మంత్రి చెప్పారు.

ఈ బేకరీలలో తయారయ్యే రొట్టెలలో అవసరంగా ప్రోటీనులు, విటమిన్లు వుంటాయని మంత్రి వెల్లడించారు.

హిందీబాగా రాకపోయినా హిందీలోనే సంతకం

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28

"నాకు హిందీ అంత బాగారాదు. కాని రాయడానికి నియమిస్తూ జారీచేసే ఉత్తర్వులపై హిందీలోనే సంతకంపెడుతున్నాను" అని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పుతూ అన్నారు.

అధికార భాషపై ప్రభుత్వవిధానానికి అనుగుణంగా, విదేశాంగ శాఖలో హిందీని వాడే విషయమై శ్రీ భగత్ మరూ అజాద్ తనిచుటలు అడిగిన ప్రశ్నకు అయన పై సమాధానమిచ్చారు.

విదేశాలలోని మన దౌత్యోద్యోగ బృందంలో ఏ విధమైన అధికార కార్యకలాపాలకు ఇంతవరకు హిందీ వాడుంలేదని మంత్రి చెప్పాడు. హిందీ 1965 జనవరి 26 నుండి అధికారభాష అయిందని, వాళ్ళకు ప్రభుత్వం తెలియజేసినదని వారికిష్టమైతే ఏ ప్రభుత్వోద్యోగి అయినా ఉత్తర ప్రత్యుత్తరాలుగాని, లేక పైలుపైన నోటు రాయడానికి కాని, హిందీని వాడవచ్చునని ప్రభుత్వం వారికి తెలియజేసినదని మంత్రి అన్నారు.

బ్రహ్మానందరెడ్డి స్టేడియంకై బలవంతపు వసూళ్ళు

మంత్రిమండలి, ప్రభుత్వ సిబ్బంది పద్దుపై చర్చలో పెక్కుమంది సభ్యుల ఖండన

హైదరాబాద్, మార్చి 25

నేడు శాసనసభ ప్రశ్నోత్తరాలఅనంతరం ప్రభుత్వాధ్యక్షులు, వారి సిబ్బందికి సంబంధించిన పద్దుపై నిన్న ప్రారంభమైన చర్చ తిరిగి నేడు కొనసాగింది. శ్రీ టి.కె.ఆర్, కర్మ (సం. సో. పార్టీ) తమ పూర్వాపాన్ని సాగించారు.

"స్కూల్ టీచర్లనుండీ, బడిపిల్లల నుండీ బ్రహ్మానందరెడ్డిస్టేడియానికిగుంటూరుజిల్లాలో బలవంతంగా వసూళ్లు చేస్తున్నారు. ఈపద్దు చాలానష్టకరం. ప్రభుత్వం విజిలెన్సుకమిటీకి అవినీతి నిరోధక కమిటీకి విశేషాధికారాలిస్తే తప్ప అవినీతిని శక్తివంతంగా నిరోధించలేము." అని ఆయన అన్నారు.

శ్రీ తెన్నేటి (నే.డి.) నిన్న ప్రశ్న వేస్తే సమాధానం ఇవ్వడానికి 10-12 నెలలు పట్టున్నవి. దీని అర్థం ప్రభుత్వానికి అధికారులమీద పట్టు లేదు. అని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి గౌరవం అవసరం. పరిపాలనలో సడలింపు కూడదు. మంత్రి లెవరైనా యీర్యవస్థని కట్టుబిట్టింపో పుంటడం అవసరం. పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసుల నమలకరించి లోపాలను సరిదిద్దడానికి ఒక ట్రిబ్యునల్ నియమించాలి. లోపాలు జరిగినట్లు మంత్రుల దృష్టికి తెచ్చినపుడు వారే స్వయంగా పరిశీలించాలి. పత్రికలలో మంత్రులు, అధికార్ల అవినీతి ఆరోపణలు వచ్చినపుడు వారిని ఉద్యోగం పరిశీలించ చేయాలి. అవినీతి నిర్మూలనానికి సింతానసంకమిటీ సిఫారసులు అమలుజరపాలి.

"అర్థిక, పరిశ్రమలశాఖలను ఒకే మంత్రి అధ్యక్షతనుండమనకు. పరిశ్రమల శాఖలో రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్లు డిప్యూటీ డైరెక్టర్లు విపరీతంగా పెరుగుతున్నారు. మంత్రుల సంఖ్య పోయిన సంవత్సరం 15 అని యిచ్చారు. ఈ సంవత్సరం 16 అని చూపించారు. క్రొత్తగా ఎవరైనా మంత్రి కాబోతున్నారా అనిఅడిగారు.

అందుపై ముఖ్యమంత్రి, కొంతసేపు ఎంక్వైరీపట్టుతో పని రెక్కపెట్టుకొని, ఉపసభాపతినడిగి "అప్పుడున్నది యిప్పుడున్నదీ 16 మందే నండీ" అన్నారు.

అవినీతిని నిరోధించడానికి ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటుచేయాలన్నారు. కట్నాల నిరోధం పట్ల మంత్రులు ప్రకటనలు దానిని ప్రోత్సహించే విగా వుంటున్నవి.

యస్. జి. వో. లకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు న్యాయమైన డి. ఏ. యివ్వండి. ఎలాగూ వారిదగ్గరనుంచి మొత్తం యిస్తామని అంటున్నారు. అప్పుడు చౌక పద్ధతిన నడుపులు సక్రమం చేసే స్కీము మానుకొని మొత్తం డబ్బురూపంలో నేయిస్తుండి.

శ్రీ కాకాని వెంకటరత్నం (కాంగ్రెసు) విజిలెన్సు ఆఫీసర్లను 52 మందిని వేశామన్నారు. వారుచేస్తూన్న పనేమిటో తెలీదు. ప్రజలకిక్కడ ట్రిబ్యునల్స్‌పున్నాయి. వాటి పని చురుకుగా జరగడంలేదు. అవినీతి నానాటా పెరుగుతూంటే అవినీతి నిరోధకశాఖ ఏం చేస్తున్నదీ కనబడదు. ఉద్యోగస్థులకేకాదు. ప్రజానేతలకుకూడా కాంగ్రెసు, కమ్యూనిస్టులు అంచరి అన్నట్లూ లెక్కకడితే. బయటపడితే వారిని అవినీతి నిరోధానికి పూర్తిగా పర్యవేక్షణ చేయడం అనంగా పుద్యోగుల్నివేసైనాసరే. ఈ అవినీతిని అణచివేయాలి.

శ్రీ కె. అప్పారావు (కాంగ్రెసు): గవర్నరు తమ జీతంలో కోతపెట్టుకొన్నారన్న విషయాన్ని అభినందిస్తున్నాం. సంఘంలోపున్న దుర్నీతిని ఒక్కరోజునఅణచివేయలేము. ఒకరి పొట్టగొట్టడం మెండుకులేదని ప్రజలేకుర్నీతి వదుకిని కమించి వదం చేయడం హర్షణీయం. ఎస్. జి. వో. లకు స్కేల్సు ఏర్పాటు సాధ్యపోవేతమూ, వివేకవంతమూను. దానిని నిరాకరించడం ఎస్. జి. ఓ. లను సరిగాదు. సాధక బాధకాలు చూడకుండా నిరాకరించడం న్యాయంకాదు.

శ్రీ వావిలాల ఎస్. జి. వో. ల విషయంలో ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదు. విమర్శించేవాళ్ల సహకార సంఘం గత చూడాక ఈస్కేల్సు మీద నమ్మకం కలగడంలేదు. దిన్న పిల్లల్ని ఎత్తుకుపోయినట్లు రిపోర్టులిచ్చినా కనుక్కునే నాథుడులేడు. పోలీసుశాఖవాళ్ళను దొరకలేదంటున్నారు. ప్రభుత్వ వ్యవస్థ గుండాలు, దొంగల రాజ్యంగా వుంది.

చేశంలో ఉద్యోగులకు భద్రతలేదు. క్రమం లేదు అవినీతిశాఖ ఒక ఉద్యోగిని పట్టబట్టుకుని ప్రభుత్వానుమతి కావాలంటాం. రిటైరుపుడు దొంగ జాగ్రత్త పనులు. మంచికి మెచ్చులేదు, తప్పుకు శిక్షలేదు. మరి పని పుర్తాహుయీ. మెలపనా ఎక్కడ నాథ్యం. మంత్రుల ప్రయాణాలు బాగా పెరిగాయి. ప్రతి విన్న ఎనికీ దోలెలు ఇచ్చుచేస్తున్నారు. స్టేటుకు గౌవర్నరు. ముఖ్యమంత్రులకు గల సంబంధం ఎటువంటిది? ఈ సమస్య నిన్నను తెచ్చాను. మంత్రి సమాధానం ఇవ్వాలి. జెడ్పీ హాస్పిటలు ప్రవేశానికి వచ్చిచేసిన ఒక పుర్వోగిని తక్షణం ఉద్యోగంలో చేరాలని నోటీసు ఇచ్చారు. చేరలేదని పుద్యోగంనుంచి తీసేశారు. ఇదెక్కడి పాలన?

శ్రీ పిల్లలమర్రి పర్యటనలు సూచిస్తూ ప్రసంగించారు. తరువాత చర్చను ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

శ్రీ పిల్లలమర్రి ప్రసంగం

గవర్నరు మంత్రిమండలి సలహాలను సిబ్బంది పద్దులపై చర్చ సూచిస్తూ ప్రభుత్వ సిబ్బంది శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఇప్పటికి పెరిగిన జీవన వ్యయ సూచీసంఖ్యలను మొదలు దానిని న్యూట్రలైజ్ చేసి తర్వాత సబ్సిడీ సమ్మతి ఎక్కువ ప్రదేశ పెట్టాల్సిందిగా డిమాండు చేశారు. 22 వ తేదీన రాష్ట్రమంతటా పెద్ద ఎత్తున జరిగిన ప్రదర్శనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం యిచ్చిన హామీలు, మెదరింపులకారణ సహకారం, కాంతితో ప్రదర్శనలు కార్మికుల సమస్యలపై రోర్కెలను పరిశీలించాలని కోరారు. ఈ నెల 23 న రాష్ట్ర బంధ్ పరిపాలన, పారదర్శితం వ్యక్తిచేయిస్తారని ఈ పరిస్థితి రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ధరల సడుపుపో పెట్టడంతో సమంజసమైన ప్రభుత్వ విధానాలవల్ల మధ్య తరగతి శ్రామిక ప్రజల జీవితాలు దుర్భరంగా తయారౌతున్నవని, అందుకే వారు శాంతియుతంగా తమ బాధను వ్యక్తం చేస్తున్నారనీ వారి కోర్కెలు ఏవో తీర్చలేని గొంతెమ్మకోర్కెలు కావనీ, చాలా సమంజసమైనవనీ, న్యాయమైనవనీ అన్నారు. ధరలు పెరిగిన సంగతి ప్రభుత్వంనైతం అంగీకరిస్తున్నది. అందుకే నదా సబ్సిడీ యిచ్చి కొనధరలపై వస్తువులు యిచ్చే పథకాన్ని అమలు జరుపుతామంటున్నది. ఇపుడు ప్రభుత్వం ఎలాగూ 4.3 కోట్లు డబ్బుగా యివ్వటానికి సిద్ధపడింది. ఇక ప్రభుత్వోద్యోగులు, కార్మికులు కోరుతున్నదానికి, దీనికి 2 కోట్లు మాత్రమే లేదా సహకార బిల్లు, చక్కెర మిల్లులో కోట్ల కొలది దుబారా జరిగి, ఎవరికి చేరవైనంత వారు దిగమ్రింగుకుంటే అసలు సత్తాలేని ప్రభుత్వం తన రెండు కోట్ల విషయంలో పిసినిగొట్టు పనస్తత్వంప్రదర్శించడం సబబు కాదు. పైగా యీ సబ్సిడీ సమ్మయి పథకాన్నుంచి ఆర్. టి. సి, ఎలక్ట్రిసిటీ కార్మికులు మినహాయించడంలో వివక్షత విమర్శనీయం.

ఈ సబ్సిడీపథకం అశాస్త్రీయపద్ధతిని రూపొందించబడింది. 15 రోజుల్లోపల కిలో 74 పైసలున్న అక్కుబ్బు యీ రోజు 71 పైసలయింది. ఇపుడేపథకంక్రింద 5 పైసల సబ్సిడీ యిస్తూనుండున్నారు. కొద్దిరోజులు 90 పైసలైతే అపుడు వారికి 85 పైసలు నిర్ణయిస్తారా ధరలు సరిదిద్దుంటే యీపథకం వల్ల ప్రయోజనం అంతగా పుండదు.

ప్రభుత్వోద్యోగులు, కార్మికుల కుపుత్వం వెంటపడని వచ్చేపరికి ప్రభుత్వం ఎప్పుడూ అర్థికస్తోమత, వనరులబ్రుత్తి తెస్తుంది.

ప్రభుత్వ అసమర్థత

నాలుగో పైనాన్సు కమీషన్ సిఫారసులను పరిశీలించినపుడు మన రాష్ట్రానికి అన్యాయం జరిగినట్లు తేలుతుంది పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన మహారాష్ట్ర, బెంగాల్‌లాంటి రాష్ట్రాలు తమకు కేంద్రంలో వున్న పలుకుబడిని వినియోగించి వనరులు పొందగలుగుతుంటే మన ప్రభుత్వం అదనపు సౌకర్యాలమాట అటుంచి వున్న స్థాయిన కేంద్రం సాయం పుంచుకోలేకపోతోంది. దానికి నిదర్శనంగా జనాభా, కంట్రిబ్యూషన్ ఆధారం చేసుకొని సిఫారసు చేసిన గ్రాంటులలో ఆదాయపు పన్నుకి సంబంధించినంతవరకు రాష్ట్రానికి మూడవ పైనాన్సు కమిషన్ సూచించిన 7.7 శాతం నుండి 7.37 కి తగ్గింది. అలాగే ఎక్సైజ్ డ్యూటీ, సింకింగ్‌ఫండ్, తత్సంబంధించిన నిధుల విషయంలో మన వాటా తగ్గింది. పైనాన్సు కమీషన్ సభ్యుడు శ్రీ గౌతం భిన్నాభిప్రాయంలో వ్రాసినట్లు కొన్ని విషయాలలో మన రాష్ట్రానికి నిష్పాక్షికంగా యింపులు జరిగాయి. డి. ఏ. పెంచాలనేసరికి అదాయాన్నిగూర్చి అమితంగా ఆరాటపడే ప్రభుత్వం యీ విధంగా ఎందుకు సాయం వినియోగించుకోవటంలో విఫలమౌతుంది?

ప్రభుత్వోద్యోగులు, కార్మికుల విషయంలో ఈ పరిస్థితి ఉంటే రాష్ట్ర పారిశ్రామికీకరణలో ప్రభుత్వ వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనబడుచున్నవి. సత్తనడకలో [illegible] జరిగేయా పారిశ్రామికీకరణవల్ల రాష్ట్రానికి [illegible] సూచనలేదు. కొత్తగూడెం, ఎరువుల ఫ్యాక్టరీ లైసెన్సు కాంగ్రెసు శాసన సభ్యుడు హరిశ్చంద్రప్రసాద్ కిచ్చి ఒక ప్రణాళికా కాలం గడిచినా యింతవరకు ఏమీ జరగలేదు. బహు ప్రభుత్వం ఏ చర్యా తీసికోలేదు. కేంద్ర అర్థకమంత్రి ఎల్లికరంగంలో రెండు ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించ మన్నట్లు చేసిన ప్రకటన మనకహరించి ఇందులో ఒకటి ఆంధ్ర రాష్ట్రానికి వచ్చేట్లు యత్నింపవలసిందిగా డిమాండు చేశారు. మిగతా పరిశ్రమల సంగతి అధ్వాన్నంగా వుంది. రాష్ట్రంలోని అన్ని సిమెంటు ఫ్యాక్టరీలు పుత్పత్తి లక్ష్యం 1,05,000 టన్నులు కాగా 86 000 టన్నులు మాత్రమే ప్రస్తుతం పుత్పత్తి జరుగుతోంది. సిమెంటు పరిశ్రమ యజమానులు లాభాలవ్యవస్థా ధరలు పెంచి సబ్సిడీ లిచ్చి ప్రజలని కంసాలీలో కలని దోచే ప్రభుత్వవిధానాలు స్పష్టంగా ప్రభుత్వవర్గ స్వభావానికి ఎతాకలుగా వున్నాయి.

ఇక చేనేతరంగం. 27 స్పిన్నింగ్ మిల్లులకి లైసెన్సులిస్తే 7 మాత్రమే యీ సంవత్సరం పని ప్రారంభించే దశకి చేరుకొన్నాయి. కాలం తీరిన యంత్రాలు తెచ్చి సహకార రంగంలో ప్రగతి కోటయ్యలాంటి వారు యీ రంగాన్ని స్వంతజమీగా వ్యవహరించి నిధుల కాజేస్తుంటే ప్రభుత్వం పూదాసీనతతో వుంది.

ఇక అవినీతి. లంచగొండితనం సర్వే సర్వత్రా విలయతాండవం జేస్తున్నది. ఈ సమావేశంలోనే ప్రశ్నోత్తరాలసమయంలో పదవాయితీ నిధుల దుర్వినియోగాన్ని గూర్చి ఎన్నో ఘటనలు బహిర్గతమయ్యాయి. పంచాయితీ రాజ్యంలో ప్రజాస్వామ్యం మాట ఎలావున్నా ప్రభుత్వంలోని అవినీతి, లంచగొండితనం ప్రత్యక్షంగా చూచే అవకాశం ప్రజలకు కలిగింది. మెదక్ జిల్లా పరిషత్ ఛైర్మన్ వేల కొలది నిధులు దుర్వినియోగం పరచిన ఘటన దృష్టికి తీసుకోవడం జరిగింది. ఈ పంచాయతీ రాజ్యంలో ఎక్కడా దృష్టిలో ప్రభుత్వం వ్యవహరించడం పరిపాటైంది. ఒకే విషయానికి సంబంధించి రెండు ఘటనలు వస్తే ఒక విషయం ఒక విధంగా, పరోక్షంగా చూచే దృష్టిపట్ల అప్పట్లో పెరుగుతోంది. దీనికి పంచాయతీ రాజ్ సభ్యులపై మన్నాసిన కాంగ్రెస్ సభ్యులు - శ్రీరామమూర్తిపంటి వారు సైతం అసహనం వ్యక్తపరచారంటే పరిస్థితి ఏవిధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. అధికారుల లంచగొండితనం పెరిగిపోతోంది. ఎరువుల ఫ్యాక్టరీ హామీల్లో ఇంచర్యలో 1965 నవంబరులో నెల్లూరు జిల్లాలో 14 లారీలు పట్టుబడితే యిప్పటికీ ప్రాసిక్యూషన్ జరుగుతోందంటా!

అదేం, తమరు జాలాలాలో పనులు చేసినట్లు జరుపుదేయకుండా వ్రాతలయినా వివరాలు లేవు. ఏ పర్యాతీ లేదు. పైగా తెలిసి నిర్బంధంగా ఎదురు చేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇసీసు లలో సహా పనివాలున్నాయి.

సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీలలో సు. 1,20,000 ల నష్టం వచ్చిందని మంత్రులే అన్నారు. సహకార స్పిన్నింగ్ మిల్లులో వ్రత్తి కొనటం, అమ్మటంలో అనేక అక్రమాలు జరిగినట్లు వెల్లడైంది. వీటన్నింటికీ నివారించాలి. ఇక కాంతి భద్రతలు ఘోషణం రాష్ట్రంలో పూర్తి భద్రతకి ఏ రక్షణా లేదు రౌడీలు, గుండాల కార్యకలాపాలు నానాటికీ ఎక్కువౌతున్నాయి. శ్రీకాకుళంజిల్లా సాలూరు తాలూకాలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ స్టేషనరంగా పుంటే ఆంధ్ర జమీందారులే పెద్దమైన గిరిజన స్త్రీలను బట్టలు వారించి అమానుషంగా కొట్టడం నాగరిక సమాజంలో జరిగేదా? పుళ్ళ యుగాలనాటి పెత్తందారీ నిరంకుశత్వాన్ని గిరిజనులకింకా సుప్తి ఎచ్చు? స్థానిక పెత్తందారుల కనుసైగలతో తప్పుడు కేసులు బనాయించి దోపిడీ చేసే లంచగొండి చేతిలో ప్రజల శాంతి భ

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభ ప్రారంభం నేడే

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను పెంపొందించే మహత్తరకృషికి ప్రతీకగా జరుగుతున్న సమావేశం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వమూ - కార్యకలాపాలు

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభ మార్చి 29 వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ సందర్భంలో ఆ పార్టీ సభ్యత్వాన్ని గురించీ, సాంఘిక సంయోజనాన్ని గురించీ, అది కొనసాగించే నిత్యకార్యకలాపాలలోని యాత్రాలను గురించీ క్లుప్తంగా యీ దిగువ వ్యాసం వివరిస్తుంది.

సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ, దాని కార్యక్రమంలోనూ, ప్రణాళికలలో దానికున్న సంబంధాలలోనూ, దాని రాజకీయ ప్రత్యక్ష కార్యకలాపాలలోనూ, ప్రజలందరి పార్టీగానూ ప్రజా ఐక్యతకు మూడురూపంగా తయారైంది.

కమ్యూనిస్టు పార్టీ, కార్మిక వర్గ రాజకీయ పార్టీగా ఉద్భవించింది కాని, ఆరంభం నుంచీ కూడ ఎల్లప్పుడూ, శ్రామిక ప్రజలందరి ప్రధాన ప్రయోజనాలను వ్యక్తం చేస్తూ వాటిని కాపాడుతూ వుంది.

వి. గ్రిగారియేవ్

ప్రజలకోసమేవుంది. ప్రజలకే సేవ జేస్తోంది. సోవియట్ సమాజపు జీవితంలో నాయకత్వం వహించి దారిచూపే శక్తిగా దాని ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతోంది. కమ్యూనిస్టు నిర్మాణ కర్తవ్యాలను నెరవేర్చడంలో సోవియట్ ప్రజలు తమ శక్తిసామర్థ్యాలను కేంద్రీకరించేటట్లు చేసేది కూడా అదే. ప్రజలు ఆ పార్టీని గౌరవిస్తారు. సమ్మతాడు. ప్రజలతో ఆ పార్టీకున్న సంబంధాలు స్థిరమైనవి; అభేద్యమైనవి.

సభ్యత్వం

1961 అక్టోబరు 17 - 31 తేదీలమధ్య జరిగిన 22 వ మహాసభ తరువాత సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 20 లక్షల 42వేల 164మంది పెరిగింది. 1965 జనవరి 1 వ తేదీ నాటికి మొత్తం పార్టీసభ్యుల సంఖ్య 1 కోటి 17 లక్షల 58 వేల 169.

పార్టీ సభ్యులలో మనకు కావలసింది సంఖ్య పెరగడంకాదని. నాణ్యత పెరగడం ముఖ్యమని చెప్పిన లెనిన్ ఆదేశాన్ని పార్టీ ఎల్లప్పుడూ అనుసరించుచోంది. అందుచేతనే సోవియట్ ప్రజలు [illegible] చైతన్యవంతులైనవారిని స్వచ్ఛందంగా పార్టీలోకి రమ్మని కోరడమనే సూత్రానికే పార్టీ భద్రతంగా కట్టుబడివుంది.

22 వ మహాసభ తరువాత, ఎక్కువ చైతన్యవంతులు, ఉత్సుకులు, పరిచేసేవారు అయిన సమిష్టి వ్యవసాయదారులు, మేధావులు పార్టీలో చేరారు.

ప్రకటింపబడిన పథకానికనుగుణంగా రోజురోజుకీ ఎక్కువమంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులూ, వ్యవసాయార్థిక వేత్తలు జంతుశాస్త్ర, సాంకేతిక నిపుణులు, డాక్టర్లు. అర్థిక శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, ఇతర రంగాలలో ఎనిచేసే నిపుణులు పార్టీలో చేరుతూనేవున్నట్టు తెలుస్తూంది.

పార్టీ సభ్యుల సంఖ్య పెరగడానికి ప్రధాన మూలాధారాలలో ఒకటి రెండిస్థాయి వర్గ కమ్యూనిస్టు లీగ్. 1961 అక్టోబరు 1 వ తేదీ నుండి 1965 జనవరి 1 వ తేదీదాకా 12 లక్షల 54 వేల మంది యువక కమ్యూనిస్టు లీగు సభ్యులు పార్టీలో కేండిడేటు సభ్యులుగా తీసికోబడ్డారు. అంటే ఆ మధ్యకాలంలో పార్టీ సభ్యులైనవారి సంఖ్యలో ఇది సగానికి సమానంగా వుంది.

దేశంలో వస్తున్న మహత్తర మార్పులలో స్త్రీల పాత్ర కూడా వుంది. దేశపు పారిశ్రామిక సాంస్కృతిక సంపదను పెంపొందింపజేయడంలో సోవియట్ స్త్రీలు చురుగ్గా తోడ్పడ్డారు. 1965 జనవరి నాటికి పార్టీలో సభ్యులుగా వున్న స్త్రీల సంఖ్య 23 లక్షల 72 వేల 461. అంటే మొత్తం పార్టీ సభ్యులలో స్త్రీలు 20.2 శాతం వున్నారన్నమాట.

ప్రజల పార్టీ

పార్టీ కార్యక్రమం చూస్తే అది ప్రజాపార్టీ అనే యదార్థం బోధపడుతుంది. సోవియట్ దేశంలో సోషలిజం పూర్తి విజయం సాధించిన ఫలితంగా ఏర్పడిన సాంఘిక నిర్మాణం పార్టీలో ప్రతిబింబిస్తుంది.

పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకులు కార్మికులు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే రైతులు. సమాజంలో ప్రధానమైన వర్గాలు యీ రెంటి.

పార్టీ సభ్యులలో కార్మికులు, సమిష్టి వ్యవసాయదారుల సంఖ్య 50 శాతం. కార్మికులు నుండీ, రైతులనుండీ వచ్చిన మేధావుల సంఖ్య 46 శాతం, సోవియట్ దేశంలో నివసించే నూటికిపైగా వున్న జాతుల ప్రజలచా పార్టీలో ప్రాతినిధ్యం వుంది. అందుచేత, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, సమాజపు పొయిదారో వుండే ఒకే చైతన్యవంతంగా జీవించే వివిధ సోషలిస్టు జాతుల ప్రజల మధ్యనున్న దోస్తీకి, ఐక్యతకు ప్రతీకగా తెలియజేస్తుంది.

కమ్యూనిస్టులలోఎక్కువమంది పారిశ్రామిక సంపదను తయారుచేసే కాలంలో పనిచేసేటట్లు పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహించింది.

కమ్యూనిస్టులలో అల్పసంఖ్యాకులు ఈ రంగంలోనే పనిచేస్తున్నారు. వారి సంఖ్య నానాటికి పెరుగుతోంది కూడ.

కృషి పరిశోధన రంగంలో పనిచేసే పార్టీ సభ్యుల సంఖ్య మూడా పెరుగుతోంది. 1965 జనవరి 1 వ తేదీ నాటికి పార్టీ సభ్యులలో 63 వేల మంది ఎమ్. ఎస్సి. డిగ్రీలను దాదాపు 7 వేల మంది డాక్టరేటు డిగ్రీలను పొందారు.

ప్రధాన అంతర్జాతీయ కర్తవ్యం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, తాను కొనసాగించే కార్యకలాపా లన్నిటిలోనూ ప్రశాంతికమే ఎక్కువ పొరవ తీసుకొని, చురుగుగా పాల్గొనేటట్లు చూస్తుంది, ఆ పని నిరంతరం ప్రజలమధ్యనే జరిగేటట్లు, సోవియట్ ప్రజలందరి శక్తి సామర్థ్యాలు, నేర్పు, అనుభవం అందులో ఉపయోగించబడేటట్లు చూస్తుంది, కమ్యూనిస్టులందరి పొరవలోనూ కేంద్ర నాయకత్వాన్ని మేళవిస్తుంది. లెనినిస్టు సూత్రాలైన, సమిష్టి నాయకత్వం, పార్టీ సభ్యులందరికీ పార్టీ సంఘాలు వాటి కార్యనిర్వాహకులు బాధ్యత వహించడం పార్టీ విధానాలను రూపొందించడంలోనూ అమలుజరపడంలోనూ కమ్యూనిస్టులందరూ పాల్గొనడం, విమర్శను, ఆత్మ విమర్శనను పెంపొందింప జేయడం, అనే వాటికి ఖచ్చితంగా కట్టుబడి వుంటుంది.

తనను హృదయకోశమనదగిన ప్రాథమిక పార్టీ సంఘాలపైన మొత్తం కమ్యూనిస్టు లందరి కార్యకలాపాలపైన పార్టీ ఆధారపడి వుంటుంది.

1965 జనవరి 1 వ తేదీ నాటికి సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో 3 లక్షల 10 వేలవైగా ప్రాథమిక సంఘాలున్నాయి. ఇవన్నీ వివిధ పారిశ్రామిక సంస్థలలోనూ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోనూ, ప్రభుత్వ క్షేత్రాలలోనూ, విద్యా సంస్థలలోనూ ఇంకా ఇతర సంస్థలలోనూ నెలకొల్పబడి వున్నాయి

శ్రామిక ప్రజలందరి ప్రయోజనాలను నెరవేర్చడం కోసం, సోవియట్ దేశంలో కమ్యూనిస్టు నిర్మాణాన్ని కొనసాగించడమనేది తన ప్రధాన అంతర్జాతీయ కర్తవ్యమని, సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ భావిస్తోంది. అన్ని సోషలిస్టు దేశాలలోనూ, అన్ని కమ్యూనిస్టు, కార్మిక పార్టీలతోను, మైత్రిని, సోదర సంబంధాలను బలపర్చుకోడానికి తనకు చేతనైనంతా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చేస్తుంది. సోషలిస్టు అంతర్జాతీయత సూత్రాలను అమలు జరుపుతుంది,

నూతన సోవియట్ ప్రణాళికప్రధానలక్ష్యాలు

నూతన సోవియట్ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై నేడు దేశమంతటా విరివిగా చర్చలు గొనసాగుతున్నాయి. ఆ ప్రణాళిక ప్రధాన లక్ష్యం 1966-70 సంవత్సరాల మధ్యకాలంలో పరిశ్రమలను బాగా అభివృద్ధి చేయడం, వ్యవసాయాభివృద్ధిలో ఉన్నతమైన నిలకడయిన వేగాన్నిసాధించడం,వాటి ప్రాతిపదికపై ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడం, సోవియట్ పౌరుల పాదార్థిక, సాంస్కృతిక అవసరాలు యింకా ఎక్కువగా నెరవేర్చబడతాయి.

ఆర్థిక కర్తవ్యాలు

పై లక్ష్యాలను సాధించాలంటే, జాతీయ ఆర్థిక వ్యవస్థ కొన్ని స్పష్టమైన ఆర్థిక కర్తవ్యాలను నెరవేర్చవలసి వుంటుంది.

మొట్టమొదటి, వచ్చే అయిదేళ్లలోనూ మొత్తం పారిశ్రామిక ఉత్పత్తిని 1 నుండి రెట్లు పెంచడం అవసరం. ఈ ప్రగతి విధానంలో, మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థయొక్క విజయం పేరుమీద ఆధారపడివుంటుంది. వాస్తవానికి, విద్యుత్ పరిశ్రమ, ఇంజనీరింగు పరిశ్రమ, రసాయనిక పరిశ్రమ, ఇంజనీరింగు పరిశ్రమ, తదితర పరిశ్రమల అభివృద్ధి వేగాన్ని ఎక్కువ చేయడం ముఖ్యం. అవి తయారుచేసే వస్తువులు, యంత్రాలను, ఇతర సహాయక పరిశ్రమల ఉత్పత్తిని ఎక్కువ చేయడానికీ, వాతావరణ సరుకుల ఉత్పత్తి ఎక్కువ కావడానికీ తోడ్పడతాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన యీ శాఖలో విజయం సాధిస్తే ప్రణాళికయొక్క లక్ష్యాన్ని - ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమనే లక్ష్యాన్ని — నెరవేర్చడాని కది సహాయపడుతుంది.

వ్యవసాయ రంగం

రెండవది ప్రణాళిక ముసాయిదాలో దృష్టిలోఉంచిన లక్ష్యాన్ని నెరవేర్చాలంటే వ్యవసాయ ఉత్పత్తిని బాగా ఎక్కువ చేయాలి. అభివృద్ధిలో మన వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగంకంటే వెనకబడి వుందనేదిఅందరికీ తెలిసిన విషయమే. ప్రజల జీవనప్రమాణాలు యింకా పెరగడానికిది ఒక అవరోధంగా వుంది. వ్యవసాయ రంగంలో వున్న యీ మందగతి తన్నాన్ని వచ్చే అయిదేళ్లలోనూ అధిగమించడానికి యీ పథకంలోని విశిష్టమైన చర్యలు తీసుకోనబడతాయి. ఈ చర్యలలో కొన్ని వ్యవసాయ యంత్రాలు, రసాయనిక ఎరువుల ఉత్పత్తిని ఎక్కువ చేయడం, నీరు పొరకు పథకాలు చూచుచు నీటి సరఫరా ఏర్పాట్లు చేయడం సమిష్టి వ్యవసాయ దారులూ, వ్యవసాయ కార్మికులూ పారిశ్రామిక ప్రోత్సాహాన్ని ఎక్కువ చేయడం. ఈ విషయాలపై పార్టీ చర్చలు, వ్యవసాయ ఉత్పత్తిని మరింత సమర్థవంతంగా కొనసాగించడానికీ, దాదాపు యింకా దాగ వినియోగించుకోడానికీ, ఎంత కాలంబడిని మనంపడు అభివృద్ధి చేయడానికి తోడ్పడతాయి. ఇదంతా మొత్తం ప్రజల జీవన ప్రమాణాలు పెరుగడానికి తప్పకుండా యోచనయవుతుంది.

పనిచేసే సామర్థ్యం

ఈ ప్రణాళికను విజయవంతంగా నెరవేర్చడానికి మరొక ముఖ్యమైన అంశం, అని సోవియట్ నాయకులలోనూ పనిచేసేవారి సామర్థ్యాన్ని మెరుగుపర్చడం. అంటే, యంత్రాగారాలు,ఫ్యాక్టరీలు, గనులు, రవాణా సంస్థలు, నిర్మాణ సంస్థలు, అనుసంధాన సంస్థలు, వ్యవసాయాలన్నిటా. వారి చేతులలో వున్న పరికరాలను మరింత బాగా ఉపయోగించుకోవాలన్నమాట. ఇప్పుడు పనిచేస్తున్న సంస్థలు ఎక్కువ ఉత్పత్తి సాధిస్తే, కొత్త సంస్థల నిర్మాణానికి ఎక్కువధనం వెచ్చించవలసిన అవసరం వుండదు. శ్రామిక ఉత్పాదన శక్తి పెరగడమనేది ఒక్కొక్క కార్మికుని సమర్థవంతం చేయబడే విద్యుచ్ఛక్తిమీద, పనులను యాంత్రీకృతమొనర్చడంమీద, అది ఆటోమేటిక్‌గా జరిగేటట్లు చేయడంమీద ఆధారపడి వుంటుంది. వచ్చే అయిదేళ్లలోనూ యీసమస్యలు కూడా పరిష్కరింపబడవలసి వుంటుంది.

సంస్కరణ

పార్టీ చూచించిన ఆర్థిక సంస్కరణను అమలు జరపడం మూలంగా ప్రణాళిక ముసాయిదాలోపేర్కొన్న లక్ష్యాలను సాధించగల్గుతాము. ఈ సంస్కరణ మనమరింది.

ఎల్. బ్లాగోనోవ్,

ఎమ్. ఎస్సి. (అర్థశాస్త్రం)

సోవియట్ దేశం తన ఆర్థిక ప్లానింగు పద్ధతులను మెరుగు పర్చుచుంటుంది. పారిశ్రామిక సంస్థలను ఎక్కువ స్వాతంత్ర్యం, ఎక్కువ అధికారాలు యివ్వబడతాయి, ప్రతి కార్మికునికీ పారితోషికం ఎక్కువ ఇవ్వబడుతుంది. ఈసంస్కరణలను అమలు జరపడం నూతన పంచవర్ష ప్రణాళికను అమలుజరపడం ఒకేసారిప్రారంభమవుతాయి. ఈ ప్రణాళిక పూర్తిగా అమలు జరుపబడుతుంది. పారిశ్రామిక సంస్థలు దేనికది నూతన పద్ధతులలో పనిచేయడానికి బదులు మొత్తం ఆర్థిక వ్యవస్థలోని శాఖలన్నీ కూడ నూతన పద్ధతులలో పనిచేసేవిగా మారిపోతాయి. మన సాంఘిక ఉత్పత్తియొక్క సామర్థ్యం పెరగడానికిది తోడ్పడుతుంది. ఆ విధంగా, మన జాతీయ ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొనే ప్రధాన సమస్యలను పరిష్కరించడంద్వారా దేశపు పాదార్థిక, సాంకేతిక పునాదిని యింకా ఎక్కువ అభివృద్ధి చేయగల్గుతాము. సోవియట్ దేశపు ఆర్థిక శక్తిని, రక్షణ శక్తిని మరింత పటిష్టం చేయగలుగుతాము దాని వీటివల్ల లభించే అత్యంత ముఖ్యమైన ఫలితం సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరగడం.

(నోవోస్తీ వార్తా సంస్థ)

రష్యా నిపుణుని సహాయంతో వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ

విజయవాడ, మార్చి 26

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్‌వారి సహకారంతో ఆంధ్రా ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టర్స్ ఫెడరేషనుచు ప్రఖ్యాత రష్యన్ శిక్షకులు శ్రీ వి. ఎ. పుచకోగారి ఆధ్వర్యంలో విజయవాడ ఎక్కడలో శ్రీ చెన్నుపాటి రామారావయ్యగారి బంగళా ఆవరణలో వెయిట్ లిఫ్టింగ్ శిక్షణ శిబిరం నిర్వహించబడుతున్నది. ఈ శిక్షణ శిబిరం ఏప్రిల్ 1 వ తేదీనుండి 30 వ తేదీవరకునిర్వహించబడుతుంది. ఈశిక్షణ శిబిరంలో పాల్గొనేవారు 31-3-66 వ తేదీ లోగా తమకు కలు కొనబడినవిగా కార్యదర్శి శ్రీ జి. శ్రీనివాసరావు,రాపూరు తెలియజేస్తున్నారు.

సోవియట్ పార్టీ 23 వ మహాసభ జరుగుతున్న భవనం



వచ్చే ఐదేండ్లలో సోవియట్ యూనియన్‌లో పారిశ్రామికోత్పత్తి 47 - 50 శాతం పెరుగుతుంది.

ప్లానింగ్‌పై ఆధారపడిన సోవియట్ వ్యవస్థ

సోవియట్ దేశంలో అడవాది ఫ్యాక్టరీలు, మిల్లులు, గనులు, నిర్మాణపు ప్రాజెక్టులు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో, వ్యాపార, ప్రజా సేవా వ్యవస్థలలోనూ యావత్తు జాతీయార్థిక రంగం ప్రభుత్వపు ఒకే ఒక ప్లానింగుమీద ఆధారపడి పనిచేస్తుంటాయి. జాతీయ ప్రాతిపదికమీద ప్లానింగు చేయడం సోషలిస్టు ఆర్థిక వ్యవస్థయొక్క విశిష్ట లక్షణం. దీని క్రింద తరియ సంపద యావైన అభివృద్ధి, ప్రణాళిక చేయబడి పుంటబడుతుంది.

సోవియట్ చేనికి దీర్ఘకాలపు ప్లానులు, కొద్దికాలపు ప్లానులుకూడా వుంటాయి. గత సంవత్సరం పూర్తిగావింపబడిన సప్తవర్ష ప్రణాళిక, పార్టీ మహాసభ యిప్పుడు ఆమోదించనున్న కొత్త పంచవర్ష ప్రణాళిక దీర్ఘకాల ప్రణాళికలు, దీర్ఘకాలిక ప్రణాళిక ప్రాతిపదికమీద తయారు చేయబడే పంచవర్ష ప్రణాళికలూ, అంతకంటే ఎక్కువ కాల ప్రణాళికలూ, కొద్దికాల ప్రణాళికలు.

సమరసమైన అభివృద్ధి

ప్రతి యంత్రాగారంలోనూ దాని నిర్వాహకులు కార్మికులతో కలిసి ఐదుగురు పూర్తి పంచవర్షంలోనూ ప్లానును తయారుచేస్తారు. ఇందులో సంబంధించిన యావాదాన్నంతా సేకరించే యూనియన్ రివిజన్ ప్లానింగ్ కమిటీలు తమముగల అవసరాలను గురించి తెలియచేస్తారు. సోవియట్ దేశంలోని 15 రిపబ్లిక్ ప్లానింగు కమిటీలు తమ ప్రతిపాదనలను ప్రధాన రాష్ట్ర ప్లానింగు సంస్థ అయిన సోవియట్ ప్రభుత్వ ప్లానింగు కమిటీకి పంపుతాయి. ఆ సంస్థ మొత్తం దేశానికి ఆర్థికాభివృద్ధి కార్యక్రమ ఎలాయిదాని రూపొందిస్తుంది. ఇదంతాగానే యీ కార్యక్రమం మొత్తంగా - దేశప్రయోజనాలను దేశ దేశ రిపబ్లికుల ప్రయోజనాలను, ప్రతి ఆర్థికశాఖను గమనించి రీతిలోకి తీసుకుంటుంది, ఈ విధంగా అది దేశ ఆర్థికరంగం సమరసాభివృద్ధికి దోహదం చేస్తుంది.

ప్రతి సంవత్సరం ప్లానును సోవియట్ పార్లమెంటు ఆమోదించవలసి యుంటుంది. అప్పుడే అది చట్టం అవుతుంది. దాని ప్రాముఖ్యతకుతగ ప్రతి యూనియన్ రిపబ్లిక్ తన ప్లానును అమలు చేసుకొంటుంది దీని తర్వాత యంత్రాగారాలు ప్రభుత్వం అందించిన నిర్దిష్టమైన పనులను ఎత్తాయి. వాటి సమన్వయం అవి ఐదుగురు సంవత్సరాలకు ఎదవాన్ని స్థిరీకరించుకుంటాయి. సోవియట్ ప్లానింగు విధానం యీ విధంగానడుస్తుంది.

నిరంతరాభివృద్ధి

మా ప్లానింగు పద్ధతి పట్టుతరో చూడినది గాదు. అది నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నది. ఉదాహరణకు, సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ 1965 ఫిబ్రవరి సమావేశం ప్లానింగు రంగంలో రిపబ్లికు హక్కులను విస్తృతం చేసింది. యంత్రాగారాలకు యెక్కువ స్వాతంత్ర్యాన్ని యిచ్చింది. అయినప్పటికీ ప్లానింగుయొక్క ముఖ్యసూత్రాలు అనుల్లంఘనీయమైనవి.

ఆర్థిక ప్లానింగు మాకు చేకూర్చుతున్న దేమిటి? మొదటి విషయం, అది ఉత్పాదక శక్తులను యావత్తుంది ప్రజా ప్రయోజనకరం అనుగుణంగా అభివృద్ధి చేయగల గలిగేందుకు వీలు కల్పిస్తుంది పెట్టుబడిదారీ విధానం, ఉత్పత్తిలో అరాచకం, ఆర్థిక సంక్షోభాలు, నిరుద్యోగంలాంటి అనర్థాలను నిర్మూలించడానికి ప్లానింగు మాకు తోడ్పడింది.

సోవియట్ దేశ ఆర్థికాభివృద్ధి వేగంగా పెరుగుచున్నది ఇది మాకు మా దేశాన్ని 50 సంవత్సరాల కాలం, దాగా అభివృద్ధి పొందినవిజ్ఞానశాస్త్రం,సంస్కృతులలోనూ శక్తివంతమైన పారిశ్రామిక దేశంగా రూపొందించుకోడానికి సహాయం పడింది. ఈ కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు 6-7 రెట్లు పెరిగాయి అందుకే మేము సోషలిజం కలుగజేసే లాభాల్లో ఆర్థిక ప్లానింగు ఒకటని అంటాము.

సోవియట్ భాషల్లో భారతీయ గ్రంథాలు

హైదరాబాద్, మార్చి 27

1917 నుండి 1965 రాష్ట్ర భారతీయ గ్రంథాలు 800 లకు పైగా సోవియట్ భాషలలోనికి తర్జుమా చేయబడ్డాయని, 200 మందికి పైగా భారతీయ రచయితలు మన సంపదలద్వారా సోవియట్ ప్రజలకు సుపరిచితం చేయబడ్డారని ఉజ్బెకిస్థాన్ సోవియట్ రిపబ్లిక్ జి. ఐ. కెవరిన్ నేతృత్వాన ప్రదేశ్ 'ఇస్కుస్' మహాసభ సందర్భంగా సోవియట్ గ్రంథాలు, బొమ్మల ప్రదర్శన ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

భారత-సోవియట్ దేశాల ప్రజలమధ్య పెంపొందుతున్న స్నేహ, సహకార, సంస్కృతీపరమైన సంబంధాలకు మధ్య గల ఆర్థిక సహకార సంబంధాలు తెల్పే భాగాలను, సోవియట్ గ్రంథాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు.

నరోత్తమదేవి హాలులో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన, ప్రారంభోత్సవానికి నగరంలోని అనేకమంది మేధావులు, రచయితలు వచ్చారు.

జి. ఐ. కవరిన్ ప్రదర్శనను ప్రారంభోత్సవం చేస్తూ, సోవియట్ గ్రంథాలు, ఫొటోలు, అభ్యుదయకరమైన అభిప్రాయాలను, సైన్సు, టెక్నాలజీల్లో సాధించిన విజయాలను దేశ ప్రజలకు తెలియజేసేందుకు, చక్కని సాధనాలుగా ఉపయోగపడుతున్నాయన్నారు. సోవియట్ ప్రజల మానసికోల్లాసానికి సోవియట్ సాహిత్యం ఎంతయినా ఉపయోగకారిగా వున్నదని ఆయన అన్నారు. వివిధ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో సోవియట్ సాహిత్యం ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నదని అయన అన్నారు.

సోవియట్ సాహిత్యం ఆ దేశ ప్రజల పరకే పరిమితం కాలేదని, వివిధ దేశాలలోని అనేకులైన ప్రజలు, సోవియట్ సాహిత్యాన్ని చదివి, సోవియట్ ప్రజా జీవన విధానాన్ని గురించి తెల్సుకోగల్గుతున్నారని అన్నారు.

పుష్కిన్, టాల్‌స్టాయ్, షొలొఖోవ్, గోర్కీ మొదలైన సోవియట్ ప్రఖ్యాత రచయితలుప్రపంచంలోనిసాహిత్యప్రియులందరికీ పరిచితులేనని అన్నారు ఈ ప్రఖ్యాత రచయితల రచనలను చదివే పాఠకులోనికి తర్జుమా చేయడంవల్ల సోవియట్ సాహిత్యం ప్రపంచ ప్రజల చేతుకు వచ్చాయని అన్నారు. ఇంగ్లీషులోనికి, భారతీయ భాషలలోనికి సోవియట్ సాహిత్య గ్రంథాలు అధిక సంఖ్యలో తర్జుమా చేయబడ్డాయని అన్నారు. కారణం భారతీయ భాషలైన హిందీ, తమిళం, తెలుగు, బెంగాలీ, మరాఠీ, భాషలలోనికి 30 నుండి భాషలలోనికి సోవియట్ సాహిత్య గ్రంథాలు తర్జుమా చేయబడినాయని అన్నారు.

ఎంపిక సంస్థలో భారతీయ గ్రంథాలు సోవియట్ భాషలలోకి తర్జుమా చేయబడ్డాయని, ఎక్కువ ప్రతులు ముద్రింపబడ్డాయని ఆయన తెల్పారు సోవియట్ యూనియన్‌లో గ్రంథ ప్రచురణలు సమితి స్థానం ఇవ్వబడుతున్నదని చెప్పారు.

భారతీయ విద్యాసంస్థలలో 19 సోవియట్ గ్రంథాలు, పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించడం జరిగిందని, మరో 100 సోవియట్ గ్రంథాలు, వివిధ విద్యాసంస్థలలో చదువుకు గ్రంథాలుగా నిర్ణయించాలని ఆయన తెల్పారు. భారతీయ విశ్వ విద్యాలయాలలో ఆర్థిక శాస్త్రాలకు సంబంధించి సోవియట్ గ్రంథాలు పాఠ్య గ్రంథాలుగా నిర్ణయించాలని అన్నారు.

పదివేలు, లక్షల్లో భాషను నేర్పేందుకు సోవియట్ గ్రంథ ప్రచురణ సంస్థలు.

(మిగతా 4 వ పేజీలో)

సోవియట్‌లో 8 ఏళ్ల నిర్బంధ విద్య

విప్లవానికి ముందు రష్యాలో నూటికి 70మందికిపైగా చదువనూ,వ్రాయనూ వచ్చేది కాదు. అందుచేత సహజంగానే సోవియట్ ప్రభుత్వపు తొలి కానూనులలో ఒకటి, నిరక్షరాస్యతను నిర్మూలించడం. ప్రజలలోవున్న విజ్ఞాన లుక్షణ ఇంతితకాదు. తల నెరసిన వారుకూడా తమకంటె చిన్నవారితోపాటు, తమ పిల్లలతోపాటు చదువు నేర్వ సాగారు పాఠశాలలు అందరికీ అందుబాటులో వుండేలాగ చేయడమనేదే ఒక ముఖ్య కర్తవ్యమైపోయింది. జారు చక్రవర్తుల పరిపాలన క్రింద ప్రజలకు ప్రాథమిక విద్యకూడా లభించేదికాదు. 1920 దశకం పూర్తి అయేసరికి సోవియట్ ప్రభుత్వం ప్రారంభించిన నిరక్షరాస్యతా నిర్మూలన పోరాటం విజయవంతమౌతుందని తేలిపోయింది. దేశంలోని బాలబాలికలంతా బడికి వెళ్ళనారంభించారు.

సోషలిస్టు పునర్నిర్మాణం

1930 దశకారంభంలో సోవియట్ దేశం, తన జాతీయ ఆర్థిక వ్యవస్థను పునరావాస మొనర్చే దశనుండి, పరిశ్రమలను, వ్యవసాయాన్ని సోషలిస్టు పద్ధతిలో పునర్నిర్మాణం చేసే దశకు వచ్చింది. దేశాన్ని పారిశ్రామికవంతం చేసే పని జోరుగా కొనసాగుకోంది. జాతీయ ఆర్థిక వ్యవస్థలో అన్ని శాఖలకూ విద్యావంతులైన సిబ్బంది అవసరమైనది. ప్రభుత్వ శాసనం అనుసరించి ఏడేళ్ళ నిర్బంధ విద్యా విధానం అమలులోకి వచ్చింది. ఈ నిర్బంధ విద్యా విధానం, జాతీయ ఆర్థిక వ్యవస్థకు కావలసిన సిబ్బందిని తర్ఫీదు చేయడంలో చాలా పెద్దపాత్రను నిర్వహించింది.

1950 దశకంలో సోవియట్ యూనియన్ కమ్యూనిజాన్ని నిర్మించే దశలో ప్రవేశించింది. 1958 డిసెంబరు 24 వ తేదీన సోవియట్ పార్లమెంటు, "జీవితానికీ పాఠశాలకూ మధ్య సంబంధాలను బలపర్చాలి. సోవియట్ దేశంలో ప్రజా విద్యావిధానాన్ని మరింత అభివృద్ధిచేయాలి" అని నిర్ణయించింది. అప్పటి నుంచి సెకండరీ విద్యలో ప్రథమ దశగా ఎనిమిది సంవత్సరాల నిర్బంధ విద్యావిధానం అమలులోకి వచ్చింది. దేశంలోని పిల్లలందరూ తప్పని సరిగా ఆ విద్యాధ్యాయాన్ని పొందాలి. ఈస్థాయి దేశంలో అటువంటి పాఠశాలలు 69 వేలున్నాయి. వాటిలో 1 కోటి 80 లక్షలమంది బాలబాలికలు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలు సామాన్య విద్యాలయాలేగాక, పాలీ టెక్నికల్ పాఠశాలలుగా కూడా వుంటాయి. అవి పిల్లలకు సామాన్య విజ్ఞానం తోపాటు, స్వతంత్ర జీవితాన్ని గడపడానికి అవసరమైన ఇతర విద్యలుకూడ గడుపుతాయి. విద్యార్థులకు గణిత శాస్త్రంలోనూ, భౌతిక, రసాయన, జీవ శాస్త్రంలోనూ, భూగోళ శాస్త్రంలోనూ, చరిత్రలోనూ, సాహిత్యంలోనూ ఉన్నత స్థాయికి చెందిన విజ్ఞానం గరపబడుతుంది. పరిశ్రమలలోనూ పాఠశాల తాలూకు వ్యవసాయ క్షేత్రాలలోనూ అనుభవ సిద్ధమైన శిక్షణకూడ ఇవ్వబడుతుంది.

రసజ్ఞత

వివిధ శాస్త్రాల మూలసూత్రాలను బాగా అర్థం చేసుకోడం, ఏ పని ఎలా చేయాలో తెలుసుకొని పుండటం అనేవి విద్యార్థులు సమరసంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడతాయి. పిల్లలు జీవితంలోని వివిధ సంఘటనలనుగురించి తెలియడం అవసరమని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. అందుచేతనే రసజ్ఞతా విజ్ఞాన బోధనపట్ల ఎక్కువ శ్రద్ధ వహించబడుతోంది. ఇది పాఠాలద్వారా కానేగాక, క్లబ్బులు, క్లబ్బులు, నాటక సమాజాలు, నృత్య సమాజాలు, చలనచిత్ర నిర్మాణ సంఘాలు మొదలైన కార్యకలాపాల ద్వారా కూడా పోషింపబడుతుంది. రష్యన్ ఫెడరేషను విద్యాబోధన శాఖ పరిపత్తి అధ్యక్షుడు ఇంద్రిక్రింద పనిచేస్తున్న బాలబాలికల కళాత్మక విద్యాబోధన సంస్థ ఈ విషయంలో ఒక సమన్వయ కేంద్రంగా వుంది. ఆ సంస్థ పాఠశాల విద్యార్థుల కివ్వబడే రసజ్ఞతా విజ్ఞాన దోడనూ వచ్చే అనుభవాలన్నిటినీ సూత్రీకరించి, సలహాలు నిస్తూ వుంటుంది. పిల్లలకోసం నెలకొల్పబడిన సాంకేతిక శాస్త్రంపట్ల అభిమానం ఏర్పడేటట్లు చేయబడుతుంది. ఈ మాదిరి క్లబ్బులు, కేంద్రాలు, స్వయం పరిపాలన సూత్రాలపైనే నడుపబడుతున్నాయి. అక్కడ ఉపాధ్యాయులు సీనియర్ విద్యార్థులలాగ, సలహాదారులలాగనే వుంటారు.

విజ్ఞాన సముపార్జనకు చక్కని పరిస్థితులు

ఇక పాఠశాలలోని తరగతుల విషయానికి వస్తే, ఇక్కడ బోధించవలసిన సంగతులు విద్యార్థులకు బాగా బోధపడేటట్లు చేయడానికి అనువైన పరిస్థితులన్నీ కలుగజేయబడుతున్నాయి. ప్రతీ పాఠశాలకూ అనుభవ సిద్ధమైన శిక్షణకు కావలసిన పరికరాలన్నీ అమర్చబడిన గదులుంటాయి. చాలా పాఠశాలలు టేపురికార్డులను, టెలివిజన్‌ను వినియోగించు కుంటున్న

రేడియో

బుధవారం మార్చి 30
శక 1888 ★ చైత్ర 9

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, భక్తి కీర్తనం, ప్రసార ఓపేషాలు. 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా, 7-15 హై. వలె, 7-30 సంగీత శిక్షణ: 7-45 వయొలిన్: 8-00 అం. వా. 8-15 హిం. వా. 8-30 హై. వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12-30 కార్మికులకు: 1-00 హై. వలె; 1-30 అం, వా, 1-40 హిం. వా; 1-50 తె. వా, 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం - 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం. 6-00 అం. వా; 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా, 6-25 ప్రస్తుతాంశం; 6-30 వ్యవసాయికవిషయాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 మేధావి కట్టమంచి రామలింగారెడ్డిగారు-ప్రసంగం, 7-40 ఈనెలపాట. 7-45 లలిత సంగీతం: 8-00 హై. వలె; 8-30 చిత్ర తరంగిణి 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం.వా, 9-15 అంగం; 9-25 విరామ సంగీతం; 9-30 జాతీయ కార్యక్రమం; 9-45 అమృతవర్షిణి. 10-30 అం. వా, 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 భక్తి రంజని: 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలితసంగీతం, 7-30 వీణ: 7-45 సితార్; 8-00 అం. వా; 8-15 సంకీర్తనం; 8-30 వి.ఆర్. ధనం; 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 మహిళాసమాజం; 1-30 అం. వా; 1-40 హిం. వా, 1-50 తె. వా; 2-00 హై, వి. వలె: 2-01 కన్నడ శ్రోతలకు; 2-10 ఉ.వా; 2-20 సితార్ 2-30 సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 పద్యపఠనం; 6-00 అం. వా, 6-05 ప్రాం; వా. - ఉర్దూ, (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా, 6-25 ప్రస్తుతాంశం; 6-30 వి. వలె; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 చిత్రసీమ 7-45 కాలక్షేపం-ప్రసంగం; 7-55 విరామసంగీతం 8-00 చీకటి తెరలు - నాటిక: 8-30 సుగుణ సంగీత్, 8-50 ఈరోజు పార్లమెంటులో; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 జాతీయ కార్యక్రమం; 8-45 సితార్; 10-00 ఉర్దూలో కార్యక్రమం. 10-30 అం.వా, 10-35 వాతావరణసూచన-నేటి భావన - జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

39.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-30 హై.ఎ.వలె. 7-45 సమాప్తి.

49-02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె. 2-00 వాతావరణ సూచన; 2-01 వీణ; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె, 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 9-15 అంగ్లం; 9-30 హై. ఎ. వలె, 9-45 వి. ఆర్. ధనం, 10-30 హై. ఎ. వలె. 10-35 వాతావరణ సూచన - నేటి భావన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం 6-00 వందేమాతరం, 7-00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7-15 సంగీతమంజరి; 7-30 సంగీతామృతం; 8-00 అం.వా; 8-15 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం. 12-00 కార్మికుల కార్యక్రమం; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా. 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన-ప్రసారసమాప్తి. [5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 ప్రాంతీయభాషలు(193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన; 7-00 తె వా. 7-15 చిత్రగానం; 7-30 గీతమాలిక, 8-00 చీకటి తెరలు-నాటిక-తెలుగు. 8-30 వాద్యగోష్ఠి. 8-50 ఈ రోజు పార్లమెంటులో. 8-55 ప్రస్తుతాంశం 9-00 అం. వా. 9-15 అంగ్లం 9-30 జాతీయ కార్యక్రమం 9-45 సితారు సంగీతం; 9-50 మైలైక పాలీశ్వరం, డాక్యుమెంటరీ రూపకం-తమిళం; 10-30 అం. వా, 10-35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

కర్నూలులో అగ్నిప్రమాదం

కర్నూలు, మార్చి 26

కర్నూలులోని కుమ్మరవీధిలో మార్చి 24న అగ్ని ప్రమాదము సంభవించి సుమారు 60 గుడిసెలు కాలిపోయినవి, కట్టి వేయబడిన ఒక వందెపు గుర్రం కాలి పోయింది. ప్రాణ నష్టములేదు. 50 వేల అస్తినష్టము జరిగి వుండవచ్చును. 300 మంది నిరాశ్రయులైనారు.

విశాలాంధ్ర మహిళాభ్యుదయం

తరతరాలఅవిద్య, అజ్ఞానాంధకారాలఫలితంగా స్త్రీలలో వ్యక్తమయ్యే కొన్ని సంకుచితధోరణులు

మూడవ క్లాసు కంపార్టుమెంటు. ఆ స్టేషనులో రైలు అర్జేంసేపు ఆగదు. హడావుడిగా ఇద్దరాడవాళ్ళు పెట్టెలోకి జొరబడ్డారు. అదివరకే దూరంనుంచి రైలు ప్రయాణం చేస్తున్న మరో ముగ్గురు సోదరీమణులు, మిట్టమధ్యాహ్నమైనా హాయిగానీట్లలో పక్కా బిచానాపేసి కదలకుండా పడుకున్నారు. కొత్తగా రైలు ఎక్కిన స్త్రీలు ఓ నిముషం యెవరైనా సీటు యిస్తారేమోనని చూసి లాభం లేకపోగా పడుకున్న సోదరీమణులని, కాస్త "జరగండి" అన్నారు. "మేం దూరంనుంచి వస్తున్నాం లేవం" అని వారి సమాధానం. "వగలు కూడా నిద్రల్లోవడానికి యిదేమైనా యిల్లా మేం డబ్బిచ్చి టిక్కెట్టుకొన్నాం. జరగబల్సిందే అని పైవాడు అంటున్నాడు. కాని ఆ స్త్రీలు మటుకు కాస్త చోటివ్వడానికి ఒప్పుకోవటం లేదు. ఇదంతా చూస్తున్న మరొకరు ఈ అడవాళ్లు మరీను, కాస్తంత అయినా చోటివ్వరు. అదే మగవాళ్ళ పెట్టెలో అవుతే "కూచోండమ్మా" అంటూ తాము నుంచునయినా చోటిస్తారు." అంటున్నారు. అదీ నిజమే. ఇంట్లో ఆడవాళ్ళని బాగా చూడకపోయినా పరాయి ఆడవాళ్ళనయినా గౌరవిస్తాడు మగవాడు, స్త్రీ కుటుంబంలోని స్త్రీని పరాయి స్త్రీనికూడా సహనంగా చూడలేడు. మా మగారిక్కన్నా అత్తగార్లే కోడళ్ళని యెక్కువ బాధలుపెట్టేది. అలాగే తోటి కోడళ్ళగా వదినా మరదళ్ళగా స్త్రీలని స్త్రీలే బాధ పెట్టుకుంటారు. ఇంతట్లో స్నేహంచేసి, అందలం యెక్కించా గలరు మన స్త్రీలు. అంతట్లో మాటపట్టింపులు తెచ్చుకు "నువ్వెంతంటే, నువ్వెంత".నుకొని అంత"దుర్మార్గురాలు," లేదని ప్రచారం చెయ్యగలరు. నేటి సమాజపరిస్థితి కూడా స్త్రీలు చాలా సంకుచిత మనస్కులుగా వుండటానికి కారణభూతం అవుతోంది.

ఆమెకి విద్యలేదు. నలుగురితో కలిసి మెలసి నాలుగు పైదేశాలు చూడనివ్వరు. తన గృహం, తన పిల్లలు ఈ పరిధిదాటే ఆమె పిఠాల మాతృత్వం ఇమిడి పోవాల్సి వస్తుంది తనతల్లి. తన అత్త తను పూర్వకాలపు స్త్రీలు నడచినట్లుగానే ఇంత వంటపని తింటూ అచారాలు, పూజలు పునస్కారాలు జరుపుతూ నగలు, చీరలవల హోదా పెంపొందించుకుంటూ తోటి స్త్రీ బాగున్నా ఓర్చలేక బాధలోవున్నా, పెక్కిరిస్తూ కేవలం తన కుటుంబం సుఖంగా వుంటే చాలన్న స్వార్థ కాంక్షతో ప్రవర్తిస్తోంది స్త్రీ.

సాంఘికంగా తమకు జరిగే అన్యాయాలని మౌనంగా, నిస్సహాయంగా భరిస్తూ స్త్రీ తన తోటి స్త్రీనే బాధించటంతో ప్రతీకారం తీర్చుకుంటుంది. ముసలిభర్తను వివాహమాడిన కొందరు స్త్రీలు మళ్ళీ తన సవతి కూతురికి మనవిరానినిగాని, అప్రయోజకుడినిగాని వివాహం చేయాలని చూస్తారు. తీవ్రంగా అత్తగారిచే బాధపడిన కొందరు స్త్రీలు, మళ్ళీ దే పాపం యెరుగని, తన కోడలిని బాధించి ఆ ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటారు.

కాస్త పెత్తనం కల్గిన పెద్దకోడలు చిన్న కోడలిమీద అధికారం చెలాయిద్దామని చూస్తుంది. తన మాట అన్నయ్య వింటే వదినమీద నేరాలు చెప్పామని ఆడపడుచు, చూస్తుంది అందరూ కారుకూకోండి.

ఇంక ఇరుగుపొరుగు స్త్రీలని చూసినా. స్త్రీలు మంచిగా నాలుగు ముక్కలు మాట్లాడలేరు. ఒకరింటి సంగతులన్నీ అరాలు తీసి విలవలు పలవలు కల్పించి ప్రచారం చేయడంలో వారికి వారేసాటిలా వుంది అనుకునేలా ప్రవర్తిస్తారు వీరితో ముఖాముఖం మనలుకుంటే. గర్వం అహంకారం అంటారు. ఎక్కువవనుపుగా ఎంతోమందితో సంగతులు రహస్యాలు అన్నీ తెల్సుకు కాస్తంత మాట పట్టింపు వచ్చినప్పుడు, "నీ సంగతెవరికి తెలీదులే" అని చెప్పుతారు. ప్రతీ వారికి కొద్దో గొప్పో కష్టాలు. గొడవలు వుండక మానవు మనలోనిన్నవ్రధ. మరొకరితో చెప్పుచుండే కాస్త బాధ ఉపశమిస్తుందేగాని, ఒకవారి మనకి సానుభూతి చూపుతారనుకున్న ఆస్త్రీలే, మన రహస్యాలు విని అప్పటికి సానుభూతి చూపు మన వెనకాల దెప్పడం. నవ్వడం సాగిస్తారు. తోటి స్త్రీతో కూడా మన కష్ట నిష్ఠూరాలు చెప్పుకోవడంవల్ల, మనకి, హాస్యాస్పదం తప్ప ఏమీ మిగలదు

కొందరు అమ్మలక్కలుంటారు. వారికి ఇంట్లో పని అట్టే వుండదు. మధ్యాహ్నం భోజనం అయిన దగ్గిర నుంచీ వీధిగుమ్మిట కాలాలాక్కూర్చొని, యే గుమ్మరాయో అనుకుంటూ దారినపోయే వాళ్ళకి వేళ్లెడుపూ, తమలో కలపక తప్పదూర్చొని, తాను బలికే ఎక్కువాటా అవతలి అదేలుచుంటూ, ఎవ్వాహ్నం మాడింటివారా, కాలక్షేపం చేస్తారు ఇంట్లో పుస్తకాలు రేడియోలూవున్నా, అవి ఇచ్చే సత్కాలక్షేపంకన్నా వారి కెంతసేపు "ఆత్మస్తుతి, పరనింద"మీద మోజెక్కువ

ఎవరైనాతమ్మోగాలుచేస్తున్న అడవాళ్లన్నా పెళ్ళయి, పిల్లల్నికన్నా చదువుకుంటున్న స్త్రీలన్నా లేక యే సాంఘిక సేవో చేస్తున్న స్త్రీలనన్నా చూసి "ఆడదిరుగి చెడింది" అన్న సామెతను చల్లపేస్తూ ఆ మెగురు అయాయకుడు గనక ఆవిడి ఆటలన్నీ సాగనివ్వనూడదు మన మగాళ్ళుపుగేనే, చింతబరిచెలీయ కొస్తారు అంటూ, మరోమూల, తమరోలేని ప్రతిభ వారికుంది. తమకిలేని అవకాశాలు వుండి వాతు సంఘంలో పైకి రాగల్గుతున్నారనే అసూయతో బాధపడుతూ వుంటారు.

కాస్త వయస్సులో వున్న స్త్రీ ఉద్యోగరీత్యాగాని, తమ పుడుపుడితో యెదటి పురుషుడితో కాస్త నాలుగుసార్లు మాట్లాడితే, వాళ్ళకి అవిడకి ఏం సంబంధం వుందో అని దుర్భాషలాడతారు కొందరు.

అవునుగాంచేస్తూంటేస్త్రీప్రస్తుతసంఘంలో భర్త హోదానిబట్టే తన స్థానం. ఆయన పొమ్మన్నాడు తన బ్రతుకు నిశ్చయమే. ఇంక యెంతసేపు మరో స్త్రీ వల్ల, ఆయన ఆకర్షింపబడకుండా అనుక్షణం తమ భర్త లని కాపాడుకోవాలి. అందుకో ఇంకో స్త్రీని తనకన్న అందగత్తె అన్నా?" ఆమె మన్న తెలివితేటలు చూడు" నీవు అవిడను చూసి మంచి సంగతులు నేర్చుకో అన్నా భర్తలమీదపడుచుకుపడతారు భార్యలు. తన భర్త అందగాడు, కాస్త సంఘంలో హోదాగలవాడూ అయితే, అతనివద్ద పనిచేసే స్త్రీలు వచ్చినా, అతను యెవరినైనా స్త్రీలను మెచ్చుకున్నా, ఇంకా. ఆ భార్య ఈ స్త్రీలందరూ తమ భర్తని వలలో వేసుకోవాలని చూస్తున్నారనే తలుస్తుంది.

"అవతల స్త్రీకి భర్త సంసార వుంటుంది. వివాహం కాకపోయినా, స్త్రీ, అయినా తనకి యీడుజోడైనా వాడిని వివాహం చేసుకోవాలనే కలలు కంటుందనే ఆలోచనరాదు ఈ భార్య, కాస్త, ప్రతిభవున్న స్త్రీనను సోషల్‌గావున్న స్త్రీలనుచూసి, వారందర్ని చెడిపోయేవారికిందే లెక్కవేస్తుంది.

కాని తనకెంత శీలం పవిత్రం అని భావిస్తుందో, యెదుట ఆడదికూడా శీలం అంత పవిత్రం అనే భావింది, అవసరాన్ని బట్టి మగవాళ్ళ మధ్య మెలగవలసి వచ్చినా తన జాగ్రత్తలో తానుపుంటుందనే. సంగతి అనుమాన పిశాచం ఆవహించిన ఈమె కళ్ళకి తెలీదు. ఇంట్లోంచి బైటికిరాని స్త్రీలంతా ఎవిత్రులు, బైట తిరిగే స్త్రీలంతా వ్యభిచారిణులు అందానికి వీలులేదు, గుణం పంచిదైతే యెంతమందిలోతిరిగినాచెడిపోదు. అరిలేనప్పుడుఇంట్లో కూచున్నాచెడిపోవచ్చు.

అనవసరంగా అపవాదులు, కన్యమీగాధ, గృహిణిమీదగాని ఇంకో స్త్రీ చేస్తే, తోటి స్త్రీ భవిష్యత్తు నాశనం చేయడమే అవుతుంది. చీటికీ మాటికీ ఇంట్లో సరుకులకి అప్పుకు బయలుదేరతారు కొందరు గృహిణులు, ఓసారి రెండుసార్లుదులన్నది. అదైనాఅత్యవసరంగా అప్పూ ఇవి లేకపోతే గడవదన్న వస్తువులే. కాని కొంతమంది చీటికీ మాటికీ బయలుదేరడం. అవట్టు తెల్సినదిసక్రమంగా ఇవ్వక పోవడం అడిగితే నిష్ఠురాలు వేయడం, పోనీ అస్తమానం ఇలా చేస్తోందని బదులుఇవ్వకపోతే అనవసరంగా ఆ గృహిణిని. ఆడిపోయ్యడం ఇలాంటివి చేస్తారు. ముందరేనిండుదున్న సరుకులు తెప్పించుకోవడం, అవసరంలేని సరుకులు కూడా ఇస్తున్నాచుకదా అని అప్పు అడగడం మానెయ్యాలి.

కొందరు గృహిణులు చేతిలో డబ్బు వున్నా, చీరలకి, నగలకి ఖర్చుచేస్తారుగాని, పేపర్లు, కథల పుస్తకాలు అనలు కొనరు యెవరైనా ఇంకొరు కొనీ కొనకుండానే "ఇవ్వరా," హూ"సారి అని పీడిస్తారు. పోనీ అని ఇస్తే యెన్ని రోజులయినా, వదిలి ఇవ్వరు. ఒకోసారి పోయాయనడం, పిల్లలు చింపేసినవి. యివ్వడం జరగుతుంది. ఇవ్వకపోతే పుస్తకాలు యిచ్చిందికాదని ఏదో వంకని నిష్ఠూరాలాడడం, వాళ్ళు ఏమైనా పుస్తకాలు కొంటేమటుకు ఇవల లావాదలాచిగితేతీసుకుంటారు. ఈమన స్తత్వం మంచిదాదు, ఓ పీఠిగ పున్నవారుగాని, ఓ ఇంటిలో అదికున్నవారుగాని, ఒకే హోదాలో ఒకే స్వభావాలలో ఉండరుకదా! కొందరు స్త్రీలు తమకన్నా బీదరాలైన స్త్రీలోపువగా, గొప్ప వారైన స్త్రీని ఈర్ష్యగా చూస్తారు. కాస్త గొప్పగాపున్న ఆమె ఏదయినా పున్న దటుక్కున ఏరోజో మోచూసి "ఆ డబ్బుంటని దానికి పహా మిడిసి పాటులెట్టా" అనంతా డబ్బున్న జోగరు జోతనం, "ఇలా లంటారు. లేదామె కాస్త పోలుగాపుంటె, "మింగ మెతుకులేదు, మీసాలకి సంపంగి నూనెట" ఇట్లుచూస్తే పూట గడవదు. ఈవిడ కిందా మీదా పన్నాడు అంటారు. అయాయ పనిసంబంధవల్ల పువ్వాఎడ సంబంధ యీమెకి రాసూరాదు. లేనాపడని ఖరీదించినందువల్ల అవిడ లేమిని ఈమె తీర్చాలేదు, నోరు వారేయోవడమని దాన్నే అంటాయి.

ఆలోచించి మాట్లాడడం తక్కువ మాట్లాడడం, సద్వాక్కాయి మాట్లాడడం స్త్రీలు నేర్చుకోవాలి ముఖ్యంగా.

ఒకామె కెత్తులు పెత్తరాలు చేయడం. అచేపనిగా మాట్లాడడం అలవాటుపోతే మరొకామె మితభాషిణిగా వుండవచ్చు. పేరొకరు, పుస్తకాలు రేడియోలు. ఇంట్లో పనిలో కాలక్షేపం చేస్తూ అమ్మలక్కలు బాతాఖానీలో, తలదూర్చకపోవచ్చు, ఇంకవారిని"తలుపులు తియ్యరు, అస్తహసంఇంట్లోనేకూర్చుంటుంది పంపెత్తుది," అని పేర్లుపెట్టకూడదు. తమలో సంభాషణలో తమకు పాల్గొనదని, ప్రక్కన కాపురంవున్నయామెరోపోదోవంకన కలహాలు పెట్టుకోకూడదు చేతనయితే యెదుటివారిలో మంచి గుణాలు, నేర్చుకోడానికి, ప్రయత్నించాలి. నలుగురు కాపరంవున్న ఇళ్ళలో పంపుల దగ్గరనీళ్ళు పట్టుకోవడం నుంచి పాచిపని దగ్గరనుంచి. పిల్లల కలహాం దగ్గరనుంచి చిన్న విషయానికి గోరంతలు కొండంతలు చేసి, మగవాళ్ళనికూడాఇందులో ఇరికించి పెద్ద పోట్లాటలు నడిపే స్త్రీలున్నారు. వీరిముందర యెంత రాజనీతిజ్ఞుల చతురత మటుకు యేపాటిదని విస్తుపోతాం.

మరికొందరు స్త్రీలు, అత్తవారి కుటుంబం అంతా మంచివారైనా పెళ్ళయిన దగ్గర నుంచి వేరింటి కాపరంకోసం భర్తని చేదిస్తూంటారు. భర్తమీద అతని కుటుంబ సభ్యులు ఆధారపడినా, వారికి కానీ యివ్వనివ్వరు. రెండేళ్ళకయినా, ఆడపడుచు రెండురోజులు గుమ్మంలోకి వస్తే రుసరుసలు విసవిసలూను.

తన పుట్టింటివాడు వస్తేమటుకు కాళ్ళు కడిగి నెత్తిన జల్లుకు అమిత మర్యాదచేసి. చీరెలు సారెలు పెట్టి పంపుతారు.

అత్తింటివారితో భర్త కాస్త బాగా మాట్లాడినా, గుడ్లురిమి చూస్తారు. మన వైపు బంధువులు మన కెంత అప్యాయులో భర్త తరపు వారంతకంటే అప్యాయులని భావించినప్పుడే "భారతనారి" అన్న నామం సార్థకం కాగలదు.

ముసలివారైతమపంచచేరినఅత్తమామలని నానా మాటలు అంటూ, సరిగా అన్నం పెట్టకపోవడం, భర్త వారిని బాగా చూస్తే కలహాలు పెట్టుకోవడం ఇలా చేస్తారు. కొందరు, స్త్రీలు కనిపెంచిన వార్ని అదుకోవలసిన బాధ్యత భర్తకి వుంది, తద్వారా తన నేను, అన్న గ్రహింపు వారికుండదు. తమ పుట్టింటలో మటుకు, అన్నా వదిన తమ తల్లితండ్రులని బాగాచూడక పోయినా, తమని ఏడాదికోసారైనా పిలవక పోయినా వారు బాధపడతారు. కాని తమవరకువచ్చే సరికి "అత్తారిసంతని", "చెయ్యలేకపుస్తున్నాం" అని విసుగులు పోతారు.

ఇంక పిల్లలని కూడా, "వారు లేనివాళ్ళు వారితో ఆడుకు, ఇది యెవరికీ పెట్టకు నువ్వేతిను. వాళ్ళేమి మాట్లాడుకుంటున్నారో వినిరా చాటుగా"ఇలాంటి బుద్ధులు నేర్పిస్తారు.

మరికొందరు తమ పిల్ల అత్తవారింట్లో అందర్నీ అప్యాయంగా చూస్తున్నా, పిల్లకి వాళ్ళతో యెందుకలా అంత అప్యాయంగా వుంటావు. వాళ్ళకి మీ డబ్బు అంత ఖర్చు పెట్టడం యెందుకు హాయిగా వేరింట కాపరం పెట్టుకో అని హితుకు బుద్ధి విరపడానికి ప్రయత్నిస్తారు.

పెళ్ళి అయ్యాక కొందరు స్త్రీలు మరీ స్వార్థపు గుణాలు నేర్చుకుంటారు. అదివరకు వచ్చిన చదువు సంగీతం ఇతర కళలు అన్నీ ఓ మూల పడేసి అర్థంలేని సంభాషణలతో కాలక్షేపం చేస్తారు చాలా మంది స్త్రీలు.

వివాహం అయినా పిల్లలున్నా, ఇంట్లో పని అయిన తీరిక చేళ, కళాత్మకమైన (వారి కభిరుచులలోనివి) యే వ్యాపకమో కల్పించుకొంటూ తోటి మహిళా మణుల సమావేశాలలోని జ్ఞాన విషయాలు వర్ధించుకుంటూ. అనాధులకి చేతనైన సేవచేస్తూ, స్త్రీల న్యాయమైన హక్కుల కోసం కలసి కట్టుగా తీవ్ర కృషిచేస్తూ, స్త్రీ ఇంటా, బయటా విశాలహృదయంగా మెలిగి ఉత్తమ మాతృస్వరూపిణిగా వున్నప్పుడే మనదేశం అభ్యుదయ పథాన పురోగమిస్తుంది.

మహిళా సమాజాలలో నిర్మాణాత్మకమైన కృషి జరగాలి. ఆడంబరాలకి అతిశయోక్తి కావుండకూడదు. కష్టాలలో వున్న స్త్రీని హేళన చేయడం, సాయం కోరివచ్చినామెను చులకనగా చూడడంగాక ఆ బాధ మనకే వుంటే యెలా వుంటాం ఆ పరిస్థితులలో అనుకుని, చేతనైన సాయం చేయాలి. సేవా కార్యకర్తల అవసరం నేడు వివిధరంగాలలో యెంతో వుంది. చదువు, అందం, ధనం స్త్రీకి వినయం, కరుణ సేవాభావం నేర్పేవిగా వుండాలిగాని, అహంకారం,తొటి స్త్రీల యెడ నిరసనభావం నేర్పేవిగా వుండకూడదు. ముఖ్యంగా మన స్త్రీలందరం కలసి కట్టుగా మన స్త్రీల న్యాయమైన హక్కులకోసం ఆందోళన సాగించినరాడు మనకి అనుకుంటూవున్న దాసనాలలో మార్పు త్వరలో వస్తుంది. చిన్న చిన్న కలహాలు మాని స్త్రీలు దేశంకోసం తమ కోసం ఐకమత్యంగా పాటుపడాలి.

రాజమండ్రి మహిళాసభ అధ్వర్యాన ఉగాదినాడు రచయిత్రులకు సన్మానం

రాజమండ్రి, మార్చి 26

అఖిలభారత మహిళాసభ, రాజమండ్రిశాఖ అధ్వర్యాన పరాభవ సంవత్సరాది పండుగ సందర్భంలో 23 వ తేదీ నాయంత్రం, శాఖ అధ్యక్షురాలు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి అధ్యక్షతను విక్రమ హాలులో ఇద్దరు రచయిత్రులకు సన్మానం జరిగింది.

శ్రీమతి నాయని కృష్ణకుమారి, శ్రీమతి వానిరెడ్డి సీతాదేవిగారలు సన్మానితులు.

కార్యదర్శి శ్రీమతి తంగిరాల సత్యలక్ష్మీ దేవి స్వాగతం చెప్పారు.

శ్రీమతి నాయని కృష్ణకుమారికి శ్రీమతి దాట్ల సత్యవతీరాజు, శ్రీమతి వానిరెడ్డి సీతాదేవికి శ్రీమతి హోతా కామేశ్వరమ్మ సూతన వస్త్రాలనిచ్చి సత్కరించి పరిచయంచేశారు.

శ్రీమతి వివేకానందదేవి మాట్లాడుతూ కవిత్వాన్ని స్త్రీ కవిత్వము పురుష కవిత్వము అని హేళన చేయనక్కర లేదన్నారు.

ఒక్కొక్కపుమనుబక్కొక్కరికిఒక్కొక్క రకంగా కదులుతుందనీ, అది పురుషుని ఒక రకంగానూ, ఉన్నతమైన స్త్రీ హృదయాన్ని మరోరకంగాను కదల్చవచ్చునని అన్నారు.

"సాంఘికంగాను, గృహిణిగానూ స్త్రీ ఎదుర్కొంటున్న సమస్య లేమిటి? రచయిత్రి మలుచుకొన్నే స్త్రీలను సన్మానించడం మన కర్తవ్యంగా భావించి ఈ సన్మానం చేస్తున్నాం, ఈ నాడు స్త్రీలు తమ సమస్యలను తాము పరిష్కరించుకోవలసివుంది. అలాంటివి ఒక రచయిత్రిని ఇలాంటి సమావేశాలకు పిల్చి స్త్రీల సమస్యలను వినడం అవసరం. రచయితలు తమ అనుభూతిని బట్టి వ్రాసినవి అంత పుణ్యోపకరం కావు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వ్రాసే రచనలు ఉత్తమమైనవి" అన్నారు.

తమిళనాడు శ్రీమతి నాయని కృష్ణకుమారి సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ తాము జయవాణి రేడియో కవితాగోష్ఠిలో పఠించిన "పరాభవపు న్యాయం" అన్న పద్యాలను భావయుక్తంగాపఠించి చిరకాలంగా మహిళలు సాహిత్యానికి పుస్తు సంబంధంగురించి ప్రస్తావించారు. భావాలేశం స్త్రీ పురుషులిద్దరికీ సమానమేనన్నారు. చెప్పుతగిలే శక్తి అందరికీ వుండక పోవచ్చునని స్త్రీ జీవనపోరాటంలో తన నిత్యజీవిత భాషలో తనబిడ్డ అందాన్ని ఎలా పర్తిస్తోందో తెలిపేందుకు ఒక గీతాన్ని ఉదహరించారు.

ఆమె యింకా యిలా అన్నారు;

ఈ పాటలో తన కూచురు అందాన్ని తాను చూచే వస్తువుల అందంలో చూస్తోందన్నమాట! శాస్త్రకారుడైన కవి పడికట్టు పదాలలో వ్రాసి రూపకల్పన చేయవచ్చు. నిత్యం చూసేవస్తువుల పనోజ్ఞతను గుర్తుపెట్టుకొని చక్కని భావంతో కూడిన పాటలతో యిలా పోల్చవచ్చు

అలాగే భార్యాభర్తలకు తగువులు వచ్చినపుడు ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలికి అభిమానం అడ్డువచ్చింది. భార్య వంకాయ కూర, నన్నుబియ్యం అన్నం వండింది. ఇంటికి వచ్చిన భర్తతో .

వంకాయ వండాను
వరికూడు వార్చాను
తినమని చెప్పవే
తడికో తడికా

అని తడికతో చెప్పుచుంది ఇది సినిమాలో తడికపాటకాదు.

ఈ పాట వింటూంటే ఆ నాటిసంబంధములు హంస రాయబారం గుర్తుకొస్తుంది భార్య అన్న దానికి తిరిగిభర్త ..

మగలాడి మాటలకు
పళ్ళంత మండింది
వడ్డన చెయ్యవే
తడికో తడికా.

అంటాడు. కాని భార్యకోసంబజారునుండి తెచ్చిన చీర పట్టిపోవటి, అ చీర విషయం భార్యను చెప్పుచుంటా పుండలేక 'ఎట్టచీర తెచ్చాను కట్టమని చెప్పవే తడికో తడికా' అంటాడు దీనిని కవిత్వం కావంటామా?

చదువువల్ల సంస్కారం ఎక్కువకావచ్చు చదువు బాగా వుండవలసిందే

నాంధ్రవాచకర కవిత్వంలో తొలిరోజులో శ్రీ కవిలేదు. అది కవిత్వం కలిగి గొప్ప వెంపుమాం., భక్తి, పారమార్థిక విషయాలు గురించి రచన చేసింది. కాని సాంఘిక విషయాలమీద వ్రాయలేదు అలాగే మొల్ల భక్తి ప్రధానితంగా రామాయణం రచించింది. కాలం మారిసకొద్దీ శృంగారభరిత కావ్యాలు వ్రాశారు. ముద్దుపళని రాధికా సాంత్వనం రచించింది. సంధియుగంలో ఎవరూ కనిపించరు. ఆధునికంగా పద్యాలు కాకుండా నవలలు, నాటకాలు, కథలుమీద కృషిచేస్తున్నారు, నవల, నాటకం, కథలను మలచడానికి సాంఘిక సన్నివేశాలను పద్యరూపంలో వ్రాస్తే బాగుగా వుంటాయి. కథగా మలిస్తే రక్తికటకుతుంది. క్రమంగా 'రచయిత్రిగా స్త్రీకి వుండవలసిన స్థానం ఏమిటన్న ప్రశ్న బయలుదేరింది. స్త్రీలు కొన్ని విషయాలను పురుషులు చూచినట్లుగాక కొత్త దృక్పథాలతో చూడగలుగుతారు.

విషయాలను గృహిణిగా చూచే తీరు

గృహిణిగా పిల్లలను, కుటుంబాన్ని ఎలా చూడాలో, గృహ సమస్యను స్త్రీ పరిశీలించి చూచినట్లు పురుషుడు చూడలేడేమో ననిపిస్తుంది. వాతావరణ చిత్రణ పురుషులలో తక్కువ, స్త్రీలు కొన్ని సమస్యలను విస్పష్టంగా చెప్పగలుగుతారు.

కొందరు, స్త్రీలను పేరే సంఘాలెందుకు అంటారు. పురుషులకున్న సాధనాలు స్త్రీలకు లేవు. రచయిత్రులు సంఘాలు ఎర్పడితే ఆ సంఘాల సహకారంద్వారా అన్నుల పద్దతిద్వారా ఆ రచయితల పుస్తకాలను వెలుగులోకితెచ్చి. వారి రచనాదీక్షను బైటికిలాగవచ్చు. రచయితల సంఘాలపట్ల అనాదరణ చూపవద్దు"అని విజ్ఞప్తి చేశారు.

సీతాదేవి ప్రసంగం

కథారచయిత్రి వానిరెడ్డి సీతాదేవి యిలా అన్నారు.

"కాలమాన పరిస్థితులు, బుద్ధి వికాసాన్ని బట్టి కథలుపుంటేవి. సాహిత్యేతిహాసం సంస్కారాన్నిబట్టి. మహాస్థాయినిబట్టి రచనపుంటుంది. మహారాజులు పోషించేవారు. ఈనాడున్నన్ని సమస్యలుండేవికావు. ఆనాటి కథలు మహారాజాస్థానాలు తినాడు సమస్యలుఅనేకం విశ్రాంతిగా కూర్చుని వ్రాయలేము. చిన్న కథద్వారా పరిస్థితిని వివరించాలి. భాష మన సంస్కారాన్ని బట్టి వుంటుంది. కథలు కన్నన ఎంతో అవసరం. ఇక స్త్రీలకు ప్రత్యేక స్థానాలు కావాలనడం వంచించుకోవడమే. పురుషుల నుండి స్త్రీలు తగిన ప్రోత్సాహం లభించేదాకా కొన్ని సంఘాలు వున్నా, క్రమంగా యివీ పోతాయి. అభ్యుదయ రచనలను "ఆకలి కవిత్వ"మని హేళన చేస్తున్నారు, మానవుడు తాముపుట్టింది మొదలు తన వారికోసం, కుటుంబం, దేశం ప్రపంచంకోసం బ్రతుకుతున్నాడు. అలాటి మానవుడు సృష్టించిన సాహిత్యానికి ప్రయోజనం లేకపోవడం సబబు కాదు. స్త్రీలు స్త్రీలను గురించే వ్రాయాలనుకోవడం అంగీకరించను. కొందరు పురుషుల అధికారానికి - బ్రతుకలేని స్త్రీల తమ శీలాన్ని పోగొట్టుకున్నవంగిన నేనెరుగుదును. అలాంటి వారిగురించి ఎందుకు వ్రాయకూడదు".

రచన శిల్పమే కాని ఫొటోగ్రాఫ్ కాదు

అనంతరం ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాల లెక్చరర్ శ్రీమతి జి. ప

ఎరువుల సంస్థకి ప్రత్యేక కార్పొరేషన్

ఆలోచనలో ఉన్నట్లు ఆహారమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 26

ప్రభుత్వం చేతిలో ఎరువుల సంస్థకి కార్పొరేషన్‌ను స్థాపించాలని అనుకుంటున్నట్లు కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

దిగుమతి చేసుకొనుటప్పటి ఎరువులను దేశంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను సంస్థకి పనేందుకు ప్రభుత్వం తీసుకోనున్న చర్యలపై వచ్చిన అనేక ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం, సమాధానమిస్తూ పై విషయం తెలియజేశారు.

అయన ఇంకా ఇలా అన్నారు

"1966-67 లో దేశంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు నాలుగు లక్షల టన్నులు ఎగుమతి చేస్తుంటే, ఇప్పుడు ఇవి పదిలక్షల టన్నుల ఎరువుల్ని దిగుమతి చేసుకొన్నాం. ఈ ఎరువులను ఒకే కేంద్రీయ జనపనీ పాటిసుండి మేము వేరు రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వాలు ఈ ఎరువులను సహకార సంఘాల ద్వారాను, ప్రైవేటు వర్తకుల ద్వారాను పంపిణీ చేయిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఆ ఎరువుల ధరలను నిర్ణయించింది. ప్రభుత్వం ఎరువుల పంపిణీకార్పొరేషన్ ఏర్పాటు చేయాలను కొంటున్నది.

జయప్రకాష్ నారాయణ శాంతి సంఘంలో చేరే సమస్య

రహస్య నాగ నాయకులపై ఆధారపడిపుందని ప్రకటన

కలకత్తా, మార్చి 27

తను నాగా శాంతి సంఘంలో మళ్ళా చేరే సమస్య రహస్య నాగా నాయకుల వైఖరిపై ఆధారపడి వుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ అన్నారు.

నా యందు అపార విశ్వాసమున్నదని, నన్ను శాంతిసంఘంలో సభ్యుడిగా వుండవలసిందిగా కోరుతున్నారని వారు తెలియజేయాలి" అని ఆయన అన్నారు.

శాంతిసంఘం నుండి రాజీనామా చేయవలసిన నాగా డెస్ట్ కౌన్సిల్‌నుండి తనకు ఉత్తరం వచ్చిందనీ, అయితే సంప్రతింపులు జరిపేది డెస్ట్ కౌన్సిల్‌తో కాదనీ, రహస్య నాగా నాయకులు ఈ విషయంపై ఏమను కొంటున్నారో వారు తెలియజేయవలసి వుంటుందని అన్నారు.

శాంతి సంఘంలోని ముగ్గురు సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు లేవన్నారు.

ఇటీవల కోహిమాలో రహస్య నాయకులు జరుపు కేంద్రప్రభుత్వాల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ [illegible] పార్లమెంటు లోపలా వెలుపలా అంతర్యుద్ధ కాపేషాలు ఎందుకు ఉత్పన్న మయ్యాయో తనకు బోధపడటం లేదన్నారు.

"నాగాభూమిలో 1954-55 నుండి బహిరంగంగా తిరుగుబాటు జరుగుతూనే వుంది. వాటిని సైనిక శక్తితో అణచడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. శాంతి సంఘం ఒక్కటే నాగా భూమిలో యుద్ధ విరమణకు దారి చేసింది. ఉభయులూ ఇప్పుడు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

రిపబ్లిక్ దినం జరిపిన వారు ఎడమవైపుగా భారత సైన్యంలో పోరాడుతున్నారే యన్న విమర్శ జరిగినంత మాత్రాన, వారు కాని, ఇతు భారతదేశంలోని తమ పైవారి విధానాలని అర్థం వెదుకరా. అయితే ఉభయులూ తమ దృక్పథాలను సమర్థించుకొనడానికి తమతో దృక్పథాలను సమర్థించుకొనడం మాత్రమే వారు చేయగలుగుతున్నారు.

రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనమని వారిని స్వతంత్ర హోదాలో పిలవడం జరిగింది. వారిని ఆహ్వానిస్తూ "దాల్ విరాస్" దాలు నృత్యం చేశారు.

నాలుగవ సంఘం సహకారార్థం మళ్ళీ నిర్వచించారని 'అర్థాంగ' చిత్రాన్ని ఈ నెల 27 వ తేదీ ఆదివారం బిర్లా టాకీస్‌లో ప్రదర్శించారు.

మధురైలో కమ్యూనిస్టుల ప్రదర్శన

మధురై, మార్చి 28

ఉత్పత్తుల ఎగుమతి ఎగుమతి దారులు [illegible] కమ్యూనిస్టుల ప్రదర్శన జరిగింది. ఎగుమతిదారుల [illegible] కార్మికులు శ్రీ [illegible] నాయకత్వాన నడిచిన కవాతు ప్రదర్శనలు జరిగాయి. ఆ తరువాత శ్రీయుత్తు, కార్మిక నాయకులు శ్రీ యు. యస్. అమీరాయన్. శ్రీ కృష్ణస్వామి మొదలగు వారు కలిసి సభలు తీసుకొని [illegible] మాట్లాడారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 670 లు

రావలి, మార్చి 26

నెల్లూరుజిల్లా రావలితాలూకా బుజబుజనం గ్రామం పంజా చౌరి పాకెడు గ్రామములో, దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ వి. వి. నరసింహారావుగారు (అప్పారావు) శ్రీ వట్టినేని వెంకయ్యగార్ల సమక్షములో రావలితాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ రావి సుబ్బారాయుడు, రావలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ షేక్ ఖాసిం. చౌదరి పాళెం గ్రామ కమ్యూనిస్టు శాఖ సభ్యులు శ్రీ దాసంరెడ్డి రామణారెడ్డిగార్లు, వర్గ పరంగా కమ్యూనిస్టు పార్టీ నిధికి వసూలు కావించారు.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి

1969 మార్చికి ప్రారంభం కాగలదని మంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 27

కొత్తగూడెంలో ఎరువులఫ్యాక్టరీలో 1969 మార్చినాటికి ఉత్పత్తి ప్రారంభం కాగలదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

రామగుండంవద్ద మైదేటురంగంలో రు. 16 కోట్ల అప్పుతో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పుటకు ఆంధ్రా సుగర్స్ వారికి రైసెన్సు యివ్వబడినట్లు కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఆయల్ల రామలింగారెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. ఆ ఫ్యాక్టరీ లక్షి టన్నుల యూరియా, 74 వేల టన్నుల అమోనియా ఉత్పత్తిచేయగలదని చెప్పారు.

జయప్రదంగా సాగుతున్న సమ్మె

(1 వ పేజీ తరువాయి)

ఆర్. టి. సి. ఉద్యోగులతోపాటు, మున్సిపల్ హెల్త్ తదితర శాఖల ఉద్యోగులు నూటికి నూరుపాళ్ళు ఈ రోజు సమ్మెలో పాల్గొన్నారని మా కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

ఆర్. టి. సి. బస్సులు ఒక్కటికూడా కదలలేదు.

దుకాణాలు, హోటళ్ళు అన్నీ మూసి వేయబడినాయి.

ఇతర డిపోల్లో

నరసరావుపేట, మిర్యాలగూడ, హుజూర్ నగర్ డిపోలలో కూడా ఆర్. టి. సి. కార్మికుల సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నట్లు ఈ కూడ గుంటూరునుండి సమాచారం అందింది.

వీరాలు తిరోగో బహుకొద్దిమంది మాత్రమే ఈ సమయం వరకూ పెళ్ళినట్లు తెలుస్తున్నది.

ఒంగోలు, పొన్నూరు డిపోల్లో కూడా సమ్మె నూటికి నూరుపాళ్లు కొనసాగుతున్నది.

రేపల్లెలో హర్తాళ్

ఆర్. టి. సి. కార్మికుల సమ్మె

పట్టణ బంద్ కార్యాచరణసంఘం పిలుపు నందుకొని నేడు రేపల్లెలో నిరసన సమ్మె జరిగింది. సమ్మెకు సానుభూతిగా పట్టణంలో హర్తాళ్ జరిగింది. సమ్మెలో, ఆర్. టి. సి. కార్మికులు, ఆఫీసు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు, కోర్టులు, ఇతర ప్రభుత్వకార్యాలయాలలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

పట్టణంలోనూ, రేపల్లె తాలూకాలోనూ ఉపాధ్యాయులు పని నిలుపుదల చేశారు. నేటి నిరసన సమ్మెలో నాగార్జున తరగతి ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

ఆర్. టి. సి. కార్మికులు సమ్మెలో 75 శాతం పాల్గొన్నారు. బస్సు డిపోనుండి ఒక్క బస్సు కూడా కదలలేదు.

ఆర్. టి. సి. కార్మికుల సమ్మెకు బలపరుస్తూ మున్సిపల్ కార్మికులు నిరసనసమ్మె చేసి, ధర్నాచేసి పనిచేశారు.

పట్టణంలోని దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి. ఆర్. టి. సి. సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్నది.

కావలి

కావలిలో పంచాయతీ పనివారు ఉదయం 6 గంటలనుండి పని మానివేశారు.

శనివారం సాయంత్రమే టీపట్లు, ఉద్యోగులు, పంచాయతీ ఉద్యోగులు మూకుమ్మడి సెలవు దరఖాస్తులు పంపారు.

సోంపేటబార్ అసోసియేషన్ విజ్ఞప్తి

కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించి 23 వ తేదీన పని నిలుపుదల జరగకుండా చూడమని కోరారు, సోంపేట బార్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

విజయవాడలో

విజయవాడ బస్‌స్టాండ్‌లో నేటి రాత్రి నైట్ సర్వీస్ బస్‌లు సుమారు 35 వరకు నిలిచిపోయాయి.

గుంటూరులో దరిదాపు విజయవాడ, ఒంగోలు, గుడివాడ పట్టణాలలోని ఐ. ఎన్. టి. యు. సి. సంఘాలకు చెందిన ఆర్. టి. సి. ఎంప్లాయీస్ అంతా తమ నాయకుల ఆదేశాలను ధిక్కరించి, సమ్మెలో పాల్గొంటున్నారు. తమ నాయకులు శ్రీయుతులు కె. సంజీవరెడ్డి, శ్రీ వేదుల జగన్నాథరావుగార్ల సమ్మెవ్యతిరేక వైఖరినివారు నిరసిస్తున్నారు. తమ నిరసనను టెలిగ్రామ్స్‌ద్వారా తమ నాయకులకు తెలుపుతున్నారు.

విజయవాడలోని మునిసిపల్ సంఘం, టింబర్ వర్కర్స్ సంఘం, ఫైర్‌వుడ్ వర్కర్స్ సంఘం లేవు నాయకుల సమ్మె చేయవద్దన్నారు.

విజయవాడ ఆర్. టి. సి. డిపోకు చెందిన టైర్‌రిపేరింగ్ షాపులోని నైట్ షిఫ్టు కార్మికులు, గ్యారేజీలోని నైట్‌షిఫ్టు కార్మికులు నేటిరాత్రి సరిగ్గా 12 గంటలకు సమ్మె చేస్తామని బహిరంగ వచ్చేశారు.

ఎంప్లాయీస్‌యూనియన్‌నాయకులు శ్రీయుత్తు వి. రావు, శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ ఎం. వేణుగోపాల్, సెక్రటరీ జనరల్ వైఖ్యులు అనగాని యేసుదాసునాయకులు శ్రీ పత్తెయ్య, మునిసిపల్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు మూర్తిగార్లు నేడు సంయుక్తంగా ఒంగోలు, గుడివాడ, విజయవాడ డిపోలను సందర్శించి సమ్మెను జయప్రదం చేయవలసిందిగా అనగా వాన్ని వివరించారు. ఆ డిపోలలో కార్మికులతో సమ్మె సాగిస్తున్నారు.

జగ్గయ్యపేటలో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ సమ్మెకు నూటికి నూరుపాళ్ళు చేయబడినప్పటికీ పరిస్థితి విశ్వాసంతో పోరాటరంగంలోకి దిగారు.

వి. బి. రాజు విచ్ఛిన్నపాత్ర

ప్రభుత్వోద్యోగుల కోర్కెల పరిష్కారానికి రాజీ సంప్రతింపులు జరిపిన ఆర్. టి. సి. కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వి. బి. రాజు స్వయంగా తన శాఖలోని కార్మికుల కోర్కెల విషయం పట్టించుకోవటంలేదు. కాగా అయన యస్.జి.టి.ల పట్ల లేనిపోని సద్భావం ఒలకబోయడం. ఐక్యపోరాటాన్ని విచ్ఛిన్న పరచేదుద్దేశంతోనేఅనిపిస్తున్నది, అని ఆర్. టి.సి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్.మహమ్మద్ మొహియుద్దీన్‌యిక్కడ పత్రికలవారితో వ్యాఖ్యానించారు.

మహదేవ్‌సింగ్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 27

అనవసర డి. ఏ. సిటీ అలవెన్స్, అలాగే బోనస్ విషయంలో కేంద్ర ప్రభుత్వ మాదనను, విద్యుత్ పనివారి విషయంలో అసలు జరుపుతామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయకపోతే, సమ్మెజరపాలనే యూనియన్ నిర్ణయంలో వున్నదని, శ్రీ బి. యస్. మహదేవ్‌సింగ్ రాత్రి తెలిపారు.

ఎన్. జి. వోలతో ముఖ్యమంత్రి

ఒప్పందం వివరాలు

(1 వ పేజీ తరువాయి)

ఈ రోజున మామూలుగా ఇంకోనాడు ఉద్యోగులు పనిచేయాల్సి వుంటుంది.

కేంద్రప్రభుత్వం సిబ్బందికి రంగనాథ్ అలవెన్సు యివ్వటానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

ముఖ్యమంత్రితో జరిపిన చర్చలలో ఎన్. జి. ఓ. యూనియన్ అధ్యక్షులు శ్రీ శ్రీరాములు, శ్రీ వి. వి. రాఘవాచారి, శ్రీ కె. రసూల్, శ్రీ భద్రయ్య, శ్రీ ముత్తారెడ్డి, శ్రీ అహేజీలు పాల్గొన్నారు.

కార్యదర్శులు ఉపాధ్యక్షులు శ్రీ హనుమంతరావు పాల్గొనలేదు. ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు 7 నుండి 40 రు.ల వరకు డి. ఎ. పెంచినా, కేంద్రం ఉద్యోగులతో పోల్చితే ఇంకా తేడా మిగిలే వుంటుంది.

మూలవేతనం	కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఎ.	రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఎ.	తేడా
రు. 80 వరకు	55	33	8
90- 140	58	58	—
150- 200	63	76	13
210- 320	71	93	22
321- 399	56	93	37
400- 600	61	100	39
601-1000	40	100	60

పాకిస్తాన్‌కు చైనా మద్దతు:

పాక్ ప్రభుత్వ విందులో చైనా అధ్యక్షులు లీ షావ్ చీ ప్రసంగం

రావల్పిండి, మార్చి 27

"విదేశీ రాక్రమణను ఎదుర్కొనే బందుకు" పాకిస్తాన్‌కు తమ పూర్తిమద్దతు వుండగలదని, చైనా అధ్యక్షులు లీ షావ్ చీ నిన్నరాత్రి ఇస్లామాబాద్‌లో పాక్ ప్రభుత్వ నాయకులు యేర్పాటుచేసిన ఒక విందులో ప్రకటించారని చెప్పారు.

దురాక్రమణను ఎదుర్కోవలసి వస్తే చైనా ప్రజలు యావన్మందీ ఒకే వ్యక్తిగా పాకిస్తాన్‌కు అండగా నిలవగలరని ఆయన అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షులు గత సంవత్సరం మార్చిలో చైనా సందర్శించారు. ఇప్పుడు చైనా ప్రభుత్వ ప్రతినిధివర్గం పాకిస్తాన్ ఎగ్జిబిస్తున్నది. చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ కూడా యీ ప్రతినిధి వర్గంలో వున్నారు.

"సామ్రాజ్యవాదులూ, వారి బంట్లు, మా దేశానికి దురుద్దేశాలు, అంటగట్టగా, మా దేశానికి చుట్టూ ఒక శత్రువలయాన్ని నిర్మింప జూస్తున్నారు. సామ్రాజ్యవాదులు, వలసవాదులు, నయా వలసవాదులు, ఆఫ్రికా దేశాల్లో సైనిక తిరుగుబాట్లు తెస్తున్నారు." అని లీ షావ్ చీ అన్నారు.

లీ షావ్ చీ, పాక్ అధ్యక్షునితో సంప్రతింపులు జరిపారు. వియత్నాం సమస్యలో సహా. ఆసియాలోని ఈ ప్రాంతంలో శాంతిని యేర్పరిచే ప్రయత్నాల గురించి వారుచర్చించినట్లు పాక్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరుచెప్పారు.

కాష్మీర్ సమస్యకూడా చర్చకు వస్తుందని నిన్న అధికార ప్రకటనలోనే పేర్కొనడం జరిగింది.

ఈరోజు సంధానాల వివరాలను పాక్ ప్రభుత్వ ప్రతినిధి తెల్పలేదు.

ఆయూబ్, లీషావ్‌చీల మధ్య రాత్రి జరాంతరంగా సంప్రతింపులు జరిగాయి.

వాషింగ్టన్-పెకింగ్‌ల మధ్య సామరస్య నాదాలను పాకిస్తాన్ యత్నిస్తున్నదనే కొన్ని వార్తలను గురించి పాకిస్తాన్ అధికారులు ఎటువంటి వ్యాఖ్యానాలు చేయకుండా మిన్నకున్నారు.

చైనాప్రతినిధివర్గంలో కొంతమంది అధిక ప్రవీణులున్నారని, బహుశా ఈ సందర్భంలో రెండు దేశాలమధ్య కొత్త ఆర్థిక ఒప్పందం ఒకటి కుదరవచ్చునని తెలుస్తోంది.

రేపు లీషావ్‌చీ లాహోర్ వెళ్ళేముందు సంయుక్త ప్రకటన వెలువడవచ్చునని అనుకుంటున్నారు.

దివాకర్ కమిటీ నివేదికపై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో సమాచారశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28

చిన్న పత్రికల అభివృద్ధి గురించి దివాకర్ కమిటీ సమర్పించిన నివేదికపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం చేస్తుందని రేడియో సమాచార శాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ లోక్‌సభలో ప్రకటించారు.

అ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వాలు, పత్రికాధిపతుల అభిప్రాయాలను సేకరించటం జరుగుతుందని అన్నారు. 'అనంతరంగా దీన్ని గురించి యేమి చేయం. నాభ్యవసరమైనంత త్వరలో నిర్ణయం చేస్తాం' అని ఆయన చెప్పారు.

కొన్ని పత్రికలు తమకిచ్చిన న్యూస్ ప్రింట్‌ను బ్లాక్ మార్కెట్టులో అమ్ముకుంటున్నట్లు సంగతి, న్యూస్‌ప్రింట్ కోటాలో, ఇంగ్లీషు, హిందీ పత్రికలకున్న విషమత చూపుతున్న విషయం ఉన్న ప్రశ్నలద్వారా ప్రస్తావనకు వచ్చింది.

చాలినంత న్యూస్ ప్రింట్ కోటా పొందలేని చిన్న పత్రికలు, పెద్ద పత్రికల యజమానులనుండి బ్లాక్‌మార్కెట్టులో అధిక ధరలకు న్యూస్‌ప్రింట్‌ను కొనుక్కుంటున్నట్లు సంగతి యదార్థమేనా? అని శ్రీ యస్. యమ్. చెట్టీ అడిగారు.

అటువంటి బ్లాక్‌మార్కెట్ జరిగినట్లు ప్రభుత్వదృష్టికి వస్తే ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకుంటుందని, అందువల్ల ఎక్కువ ధర తెలిస్తే ప్రభుత్వదృష్టికి లేకపోయిందని మంత్రి కోరారు.

ఈ విషయమై తర్వాత జరిగిన చర్చ సందర్భంలో మంత్రికి, శ్రీ హీరాలాలు తీవ్ర వాగ్వివాదం జరిగింది.

కొంచెం సంవత్సరాలక్రితం ఒక పత్రికకు అసలు ప్రచురణ ప్రాంతం వారణాసి అనేదానికి న్యూస్‌ప్రింట్ కోటా యెంతవస్తుంది? అని హేమ్ చంద్రన్ అడిగారు. అటువంటి అవకతవకలే ఇంకా జరుగుతున్నవా? అని ప్రశ్నించారు.

హామీదారుడా చేత్తన్న ఆరోపణ సరియైనదని తమకు తెలియదని మంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌నుండి "వేదిక" అనే కాంగ్రెస్ పార్టీలోని కొందరికి ఒక పత్రికకూ సంబంధం వున్నదని హేమ్‌రాజ్‌బాబ్రా అన్నారు.

కాంగ్రెసు వార్తా పత్రిక ఉన్నదని అనగా తెలియదని మంత్రి జవాబు యిచ్చారు.

తన్ను పూటుకు మంత్రి సరిగా పేర్కొనటంలేదు హేమ్ దాదు బాబా అమాయకం యిచ్చారు.

హేంగారుడా అన్న కొన్ని పూటలు తత్కాలసభాధికారి కూడుకుంటితొలగించారు.

భారీపరిశ్రమల తెల్లకాగితాన్ని వాడుతున్నందుకు ధరలు పెంచుతున్నారని ఇటీవలకొన్ని పెద్దపత్రికలు చేసిన ప్రకటనపై ప్రభుత్వ అభిప్రాయం ఏమిటని డాక్టర్ రంజన్ సేన్ అడిగారు.

పేపరు బట్టి ధర నిర్ణయం అనేది పెద్దపత్రికల మధ్య అవాంఛనీయ మైన పోటీని నివారించడానికేనని, కొంత పరకు పెద్ద పత్రికల ధరలు పెరగటం జరగిందని అన్నారు.

పేపరు సంఖ్య పెంచకుండా ధరలు పెంచారు గదా అని రంజన్‌సేన్ అన్నారు.

ధరలపై కంట్రోలులేదని మంత్రివివరించారు.

ఒక పాడి మంత్రి ప్రారంభించిన పత్రికకు అసలుగా న్యూస్‌ప్రింట్ యిచ్చిన సంగతి యదార్థమేనా? యదార్థమయితే ఏమి బుద్ధి తీసుకున్నారు? అని శ్రీ హరేకృష్ణ మహతాబ్ ప్రశ్నించారు.

మంత్రిగారికి ఈ శాఖ కొత్తదయితే, మీకంటా అధికారులు వున్నారుగదా అని ముఖ్యత్వ చేసిన ప్రశ్నకు మంత్రి జవాబు యివ్వలేదు.

'కేవలం ఆర్థిక సహాయం కోసమే అమెరికా వెళ్లటంలేదు'

పారిస్‌నుండి బయలుదేర్తూ ప్రధానిప్రకటన

పారిస్, మార్చి 27

అమెరికానుండి సహాయాన్ని లక్ష్యంచేసుకు మాత్రమే నాను అమెరికాలో పర్యటించ దున్నాననటం సరియైనదని కాదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ 'ఫ్రాంకియాస్ వార్తాసంస్థ' విలేకరి కిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

అమె ఇంకా యిలా అన్నారు:

"పారిస్తాన్ మాపై దురాక్రమణ సల్పినపుడు అమెరికా భారతదేశానికి సహాయాన్ని నిలిపివేసింది. తత్ఫలితంగా మా ఆర్థికాభివృద్ధికి అంతరాయంకల్గింది. కొన్ని ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. అమెరికా సహాయం లేకుండా సాగించండా లేదా అనేది ఇప్పుడు మన సమస్య అని అమె అమెరికా బయలుదేరి వెళ్తూ అన్నారు.

అమెరికాలో అను జరిపే చర్చలు భారతదేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను ఆర్థిక ప్రణాళికలను దృష్టిలో పెట్టుకుని అమె అన్నారు.

ఆర్థికాభివృద్ధిని సాధించటమే భారతదేశ ప్రధానలక్ష్యం. ఆర్థికస్వాతంత్ర్యం లేకుండా ఈ శకంలో నిజమైన స్వాతంత్ర్యాన్ని అనుభవించడం దుర్లభం అని అమె అన్నారు.

విజయవాడ ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

అయోధ్యాయం అన్న ప్రభావం వారి ముఖాలలో వ్యక్తమైంది.

ఈ ఉరేగింపు చివరన గాంధీనగర్‌లోని న్యూ ఇండియా సెంటర్‌ను చేరుకొన్నది. అక్కడ జరిగిన బహిరంగసభలో ఒకే వేదికపైనుంచి కార్మిక నాయకులు, ఎన్. జి. వో. నాయకులు, ఉపాధ్యాయ నాయకులు ప్రసంగించారు.

బహిరంగసభ

నేటి సాయంత్రం విజయవాడ గాంధీ నగరంలో యన్. జి. వోలు, కార్మికులు, తమ కోర్కెల సాధనకు ప్రారంభించిన ఐక్య ఆందోళన సందర్భంగా బహిరంగసభ జరిగింది. సభలో సుమారు పదివేల మంది ప్రభుత్వోద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

సభకు కానసపంతుల సభ్యులు, ఉపాధ్యాయ నాయకులు శ్రీ పి. శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

ఆయన యీ క్రింది విధంగా ఉపన్యసించారు:

ఎన్. జి. వోలు, కార్మికులు తమ కోర్కెల సాధనకు ప్రారంభించిన ఐక్య ఆందోళనలో ప్రముఖపాత్ర నిర్వహించిన ఆర్. టి. సి. కార్మికులకు చాలా అన్యాయం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం యన్. జి. వోలతోను, ఉపాధ్యాయులతోను విడివిడిగా ఒప్పందం కుదుర్చుకుని, ఐక్యఆందోళనోద్యమాన్ని దెబ్బ పెట్టింది. అందుచేతనే ఆర్. టి. సి. కార్మికులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.

వారి పోరాటానికి వేలాది ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు, తదితరుల సహాయ సానుభూతులు వుంటాయనటంలో ఏ మాత్రం సందేహంలేదు.

ఆర్. టి. సి. కార్మికుల పోరాటం కొనసాగించుటకు అ సంఘ నాయకులు తీసుకున్న నిర్ణయం సమంజసంగా వుంది.

నిన్నరాత్రి జరిగిన ఒప్పందంవల్ల ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు, తదితరులు కూడా పాక్షిక విజయం మాత్రమే సాధించగల్గారు. వారు తమ కోర్కెలు సాధనకు యింకా పోరాడుట చెయ్యవలసి వుంది.

పై ఒప్పందంద్వారా కార్మికులకు, ఉద్యోగులకు సమ్మె ఫలితాన్ని ఐక్యతను విచ్ఛిన్నం చేయబడిగాయని ప్రభుత్వం భావిస్తే, అట్టి ప్రయత్నం తొలగడానికి ఎంతో కాలం పట్టదు.

తరువాత ఆర్. టి. సి. కార్మికుల పని నిలుపుదలను బలపరుస్తూ శ్రీ తుమ్మలచౌదరి, శ్రీ సి. తిరుపతిరావు, శ్రీ శకుంత, శ్రీ నాగభూషణరావు, శ్రీ జోస్యవట్ల సత్యనారాయణ, ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు, ఆర్. టి. సి. మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు శ్రీ సి. నరసింహం ప్రభృతులు సభలో మాట్లాడారు.

బస్తరు ఘటనలపై నిష్పాక్షిక విచారణ

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యులు సమ్మా డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 28

బస్తర్‌లో జరిగిన ఘటనలనుగురించి సమగ్రంగా దర్యాప్తు జరిపించే బాధ్యతను కేంద్ర అవధాన పరిశీలనశాఖకు అప్పగించాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ పి. ఎన్. సమ్మా నేడు రాజ్యసభలో ప్రతిపక్షసభ్యులతో కలసి డిమాండ్ చేశారు.

శ్రీ అతల్‌బిహారీ వాజపాయి ప్రతిపాదించిన కాల్‌అటెన్షన్ నోటీసుపై జరిగిన చర్చలో పాల్గొంటూ, శ్రీ సమ్మా మాట్లాడుతూ నిష్పక్షపాతంగా జనసమీకరణపన్న విచ్ఛిన్నం అయిపోవటానికి, మొత్తం భారత ప్రజలకు తెలుగజేయవలసిన బాధ్యత కేంద్రంపై వున్నదని అన్నారు.

బస్తర్ ఘటనలపై న్యాయ విచారణను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన దృష్ట్యా, ఈ సభలో దానిపై చర్చ జరపడం ధర్మం కాదని కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ జె. ఎల్. హాళీ సమాధానమిచ్చారు.

బస్తర్‌లో ఇటీవల జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన మరణించిన ఎంగతి పాటుకుంటు విదితమే.

అమెరికాలో వస్తున్న గొప్ప విప్లవ ఉప్పెన

పెకింగ్ బహిరంగసభలో హర్షం

పెకింగ్, మార్చి 27

వియత్నామ్‌లో జాన్సన్ ప్రభుత్వ దురాక్రమణ విధానాలను వ్యతిరేకంగా అమెరికాలో ప్రదర్శిస్తున్న ప్రగతిశీల పోరాటాలను మిట్టమిదటివారి పెకింగ్‌లో జాన్సన్ ప్రకటించారు.

అమెరికా ప్రజల అభిప్రాయాలు అనేవి వైనాలో జరగడం విచారకరమైనదే మొదటి నారి. ఇలాంటి సభలు నేడు లోమా, హోనోలులు, ఆస్ట్రేలియా అంతటా జరిగాయి.

పెకింగ్ నుండి 16 మంది ప్రజలు హాజరయ్యారు. వియత్నామ్‌లో జాన్సన్ ప్రభుత్వం అనుసరిస్తున్న దురాక్రమణ విధానాలను ప్రజలు అమెరికన్ ప్రజలు పోరాడుతూ ప్రదర్శిస్తున్న అమెరికా ప్రజల పోరాటాన్ని ప్రశంసిస్తూ, అనేక మంది వక్తలు ప్రసంగించారు. ఈ సభలో పాల్గొన్న మహిళ అనే వక్త ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఈ సభలో పాల్గొన్న ప్రజలు అమెరికా ప్రజల పోరాటాన్ని ప్రశంసిస్తూ, అమెరికా ప్రజల పోరాటాన్ని ప్రశంసిస్తూ, అమెరికా ప్రజలు తమ పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

బహిరంగ ఉరితీతలపై పార్లమెంటులో చర్చ

ఐ. యన్. టి. యు. సి. పోకడలపై కాంగ్రెస్ పార్లమెంటుసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 21

మూడు రోజులనాడు ఈనెల 25 వ తేదీ శుక్రవారం కాంగ్రెస్ పార్లమెంటరీ సభ్యులు సమావేశమయినప్పుడు, సమావేశంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఐ. యన్. టి. యు. సి. కీలా తెన్నులపై తీవ్ర విమర్శలు చేశారు.

ఈ సమావేశంలో ఐ. యన్. టి. యు సి నాయకుడు శ్రీ సంజీవ, కేంద్ర మాజీ మంత్రి కార్మిక మంత్రి శ్రీ యస్. కె. పాటిల్‌పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ భాస్కర్ హజ్రాసింగ్, ఇప్పటి ఐ. యన్. టి. యు సి నాయకులు పాతకాలపువారి 'రాజకీయ' 'ఫాసిస్టు'లవంటి వారని అన్నారు. పారిశ్రామిక సమ్మె సందర్భంగా ఐ. యన్. టి. యు. సి. నాయకులు ప్రవర్తించిన అప్రజాస్వామికమైన వైఖరిని అయన తీవ్రంగా విమర్శించారు.

ఐ. యన్. టి. యు. సి. నాయకత్వం కోసం, తమ్ముళ్ళకోసం అంతరాటపడ్డ కార్మిక సమాజంపై ఆధారపడుతున్న యీ కార్మికసంఘాన్ని ఐ. యన్. టి. యు. సి. అని పిలవటం అర్థరహితం అని అన్నారు.

ఐ. యన్. టి. యు సి ఒక కార్మిక సంఘం పక్షపాతరహితం లేక అ సంఘానికి కాంగ్రెస్ స్వీకారంగా గాని, ప్రజాస్వామిక సామ్యవాదంగా గాని, పోవటం లేదని అన్నారు.

లహ్యుదాదాన్ రాజీనామా నాయకులు రాయిన ఈ ఐ.యన్.టి.యు సి సి రిజిస్టర్ కోరి తీసివేసి పంపారని అన్నారు.

ఐ. యన్. టి. యు. సి సి స్థానంఎవరికి గల హక్కు పరిత్రయంద్వారా నందా నిర్ణయించారు.

ఇంఫాల్‌లో విద్యుచ్ఛక్తి కొరత

బయటి ప్రపంచంతో వార్తా సంబంధాలు బంద్

ఇంఫాల్ మార్చి 27

ఇంఫాల్ పట్టణానికీ, మిగతా దేశానికీ మధ్య 24 వ తేదీ నుండి వార్తా సంబంధాలు పూర్తిగా నిలిచిపోయి వున్నవని యీ రోజు యిక్కడ అధికారులు ధృవపరిచారు.

విద్యుచ్ఛక్తి సరఫరా లగ్గిపోయినందువల్ల టెలిగ్రాముల ఏంపిటీ పూర్తిగా నిలిచి పోయింది. వార్తా పత్రికలను పంపే టెలిగ్రాములు సైతం మూలపడివుంటున్నవి.

ఇంఫాల్ గౌహతీనగరాలమధ్య 8మాసాల క్రితం టెలీఫోన్ సర్వీసుడేర్పాటుచేశారు. అయితే, విద్యుచ్ఛక్తి సరఫరా తగినంత లేనందువల్ల అదీ మూతపడేవుంది.

రక్షణశాఖలోని పౌర ఉద్యోగుల సమస్యలు

చర్చలకు శ్రీ చావన్ సంసిద్ధత

న్యూఢిల్లీ మార్చి. 27

రక్షణ శాఖలోని పౌర ఉద్యోగుల కోర్కెలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు వారి ప్రతినిధులతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నానని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు హామీ యిచ్చారు.

రక్షణ శాఖలోని పౌర ఉద్యోగులసంఘం కేంద్ర అఖిలభారత మహాసభకు శ్రీ చావన్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ తాత్కాలిక, దినసరి ఉద్యోగులతోసహా ఈ శాఖలోని ఉద్యోగులందరి సమస్యలపట్ల తాను సానుభూతి కలిగివున్నానన్నారు.

కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్మాణాత్మక దృక్పథం కలిగివున్నదనీ, కార్మికులు కూడా ఇదే వైఖరిని అవలంబిస్తే వారి సమస్యల పరిష్కారం సులభమౌతుందనీ అన్నారు.

క్విలన్‌లో రాధా వాలీబాల్ పోటీలు నేడు పొద్దుగూకిన కారణంగా ఆగిపోయాయి.

Books & Periodicals

"Revenue Test Part 1, and Criminal Judicial Test (Andhra Pradesh) Questions / Answers for all Parts Available. Apply: Account test Institute Madras-8"

తాజా కోడిగుడ్లు

"గ్రేడ్ చేసిన తాజాకోడిగుడ్లు, గవర్నరు పేట, కమ్మహాస్టలు ప్రక్కనున్న ప్రభుత్వ కోళ్ళ మార్కెటింగ్ సెంటరులో ఉదయం 10 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకును. ఉదయం 8 గంటలనుండి 10 గంటలవరకు పెరువుల ఆస్పత్రిలోను, సాయంత్రము 4 గంటలనుండి 5 గంటల వరకు సూర్యారావు పేట పాల సరఫరా కేంద్రములోను అమ్మబడును."

(సం.) యస్. వి. భాస్కర్
ప్రాజెక్టు ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సుశాఖ
చిట్ టెండరునోటీసు
పాడిగింపు

ఈదిగువ సుదహరించబడినపనికి టెండర్లు తీసికొనుతేదీ 5-3-66 నుండి 12-4-66 తేదీ సాయంకాలము 4 గంటల వరకూ పొడిగించడమైనది.

టెండరు ఫారములు 9-4-66 తేదీవరకూ ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 11 గంటలు మొదలు సాయంకాలము 5 గంటలు వరకూ అమ్మబడును.

టెండర్లు 12-4-66 తేదీ సాయంకాలము 5 గంటకు సూపరింటెండింగ్ యింజనీరు వి. డబ్ల్యు.డి వాల్తేరు సర్కిల్‌వారిచే తెరవబడును.

మిగిలిన షరతులు మొదట ప్రకటించిన నోటీసులోనున్న వాటికి ఎట్టిమార్పులేదు.

పనిపేరు: శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం తాలూకా సింగపురం గ్రామమువద్ద నిర్మింపబడు గుమ్మడిగెడ్డ ఆనకట్టనుండి ఎడమకాలవ త్రవ్వుటకున్నూ మరియు బ్రాంచికాలువలు మరియు క్రాసు మేసనరీ పనులు చేయుటకును.

మొదట ప్రకటించిన టెండరునోటీసు 715/III తి. 28-2-66

ఇట్లు,
(సం.) జి. సుబ్బారావు
సూపరింటెండింగ్ ఇంజనీరు,
వాల్తేరు సర్కిల్.

దేశ ప్రజల్లో అత్యధికులను సమీకరించగలిగినప్పుడే...

కాంగ్రెస్‌ను గద్దెదించగలమని శ్రీ రాజశేఖరరెడ్డి వివరణ

కదిరి. మార్చి 26

నేడు కాంగ్రెసు వెనుకవున్న ప్రజలతోపాటు దేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజలను కూడగట్టగలిగినప్పుడే కాంగ్రెసు ప్రభుత్వాన్ని తొలగించగలగడం సంభవమనీ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు కదిరి బహిరంగసభలో వివరించారు.

శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు కదిరికి వచ్చిన సందర్భంగా కదిరి పట్టణంలో మార్చి 18న గొప్ప బహిరంగ సభ జరిగింది. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పై. హుసేనుపంతరాజుగారు అధ్యక్షత వహించిన ఈ సభకు 5 వేలమంది ప్రజలు హాజరయ్యారు. గత రెండు సంవత్సరాలుగా కదిరిలో యింత గొప్ప బహిరంగసభ జరగలేదు. సభకు పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరయ్యారు.

తొలుత తాలూకా కమిటీ సభ్యులు శ్రీటి. గురివిరెడ్డి, శ్రీ ఎం. ఏ. మయానా (అధ్వకేట్)గార్లు తాలూకా కరువు పరిస్థితి, యింత వరకు కరువు నివారణకు కమ్యూనిస్టుపార్టీ జరిపిన ఆందోళన కార్యక్రమాన్ని గురించి వివరించినారు.

తరువాత శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఉపన్యసించుతూ ఇలా అన్నారు.

"నేడు మనదేశంలో ఆహారసమస్య తీవ్ర రూపం ధరించింది. కేరళబంద్, బెంగాల్, బంద్‌లు దిగ్విజయంగా సాగినాయి. ఆహార సమస్యపై ప్రభుత్వంయొక్క ప్రజలలోగల తీవ్ర అసంతృప్తి అనేక రూపాలలో నేడు గోచరించుచున్నది. నేడు యిది ఒక జాతీయ సమస్యగా తయారైనది. రాయలసీమలో కరువు వుంది. కదిరితాలూకాలో అది మరింత తీవ్రంగావుంది. కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించు భూస్వామ్య అనుకూల, పెట్టుబడిదారీ అనుకూల విధానాలలే ఆహార కొరతకు కారణం. మీలు యజమానులు ఆహార ధాన్యాలు నిల్వచేసి కరువును సృష్టించినారు. ప్రభుత్వం కరువు వృష్టికర్తలైన బడాబ్యాపారులకు, మిల్లు యజమానులకు బ్యాంకుల ద్వారా అప్పుయిచ్చి వారికి లాభాలు చేకూర్చి ప్రజలకు ధాన్యం దొరకనివ్వడంలేదు.

ఇక ప్రాజెక్టులు కట్టడానికి ప్రారంభించితే 5 సంవత్సరాలకు అని ప్రారంభించితే 10 సంవత్సరాలకుగానీ పూర్తికాదు. కట్టిన వాటిలో కోట్లరూపాయల దుర్వినియోగం. అందనాలు తారుమారు. ప్రయోజనం స్వల్పం ఖర్చు అధికం, తుంగభద్ర ఎగువ కాలువ ఎన్ని సంవత్సరాలు గడచినా పూర్తికాదు. కాబట్టి దేశ దారిద్ర్యానికి, కరువుకు కారణం కాంగ్రెసుప్రభుత్వతప్పుడు విధానాలు వీటిని ప్రజలు ఐక్యమై ఎదిరించాలి. దేశంలోని అతివాద పార్టీలు వారి వెనకాలవున్న జనం ఐక్యమై ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించవలసిన ఈ తరుణంలో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిపోయింది. విప్లవం పేరుతో, మార్క్సిజం పేరుతో కమ్యూనిస్టుపార్టీ నుండి కొందరు చీలిపోయి పోటీ కమ్యూనిస్టుపార్టీని యేర్పాటు చేసుకొన్నారు. ఈ చీలిక దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థమీద బలహీనం చేసింది. ప్రజలు తీరని హానికలిగింది. కానీ ఎదిపోయిన సోదర కమ్యూనిస్టులుమాత్రం దీనిని పవిత్రంగా భావించుచున్నారు. ఈచీలిక వల్ల కాంగ్రెసుకు లాభించిందా లేదా అని మార్క్సిస్టు కమ్యూనిసు మిత్రులను ప్రశ్నించుచున్నాను. చీలిక కదిరిదాకా దాపురించే వరకు కదిరి తాలూకాలోని ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ అభిమానులకు, సభ్యులకు చీలిక తెచ్చిన దుష్ఫలితం అర్థంకాలేదు. ఇప్పుడు అర్థమైనది. నేను యిక్కడికి వచ్చినప్పటినుండి అనేకమంది రెండు కమ్యూనిస్టుపార్టీలు ఐక్యం కావాలని నన్నుకోరినారు. అందుకు మా పార్టీ అన్నివేళల సిద్ధమే. కాబట్టి తప్పుదారిపట్టినమార్క్సిస్టుకమ్యూనిస్టు మిత్రులకు కూడా నచ్చజెప్పమని ప్రజలను కోరుచున్నాను.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ మిత్రులు ఐక్యతకుకావలసిన వాతావరణంకలుగజేయు. దానికి బదులు వర్గశత్రువుకే వాతావరణాన్ని కలుగజేయుచున్నారు. వారిని మేము తప్పుదారిపట్టిన కమ్యూనిస్టులంటే మమ్మల్ని వారు 'రాంగేయిలు' అంటారు తీవ్రంగా చౌకబారు మాటలతో కనీసం ప్రజా సమస్యలపై కూడా ఐక్యత సాధ్యపడదే. మేము కూడా వారిని 'యువరయ్య మురా' అని అనలేమా? కానీ మేము అలా అనదలచుకోలేదు.'

ఎందుకు చీలిపోయారు అని అడిగితే పాలసీభేదాభిప్రాయాలుఅంటారు. 20సంవత్సరాలుగా పార్టీలో బేదాభిప్రాయాలు వున్నాయి కానీ చీలలేదు. తర్వాత అనేకసార్లు పాలసీమార్చుకున్నాము. అనుభవంతో అనేక గుణపాఠాలు నేర్చుకొని పాలసీ సరిదిద్దుకోవడం సహజం. కానీ బేదాభిప్రాయాలు వచ్చినప్పుడల్లా పార్టీ చీలితే పార్టీలు నిలుస్తాయా? వారి పార్టీలో బేదాభిప్రాయాలు లేవా? వున్నాయి కాబట్టి వారిలోని కొందరు మూడవపార్టీ పెట్టవచ్చా? ఇలా చేస్తూ పోతే అంతవుంటుందా? పార్టీలు నిలుస్తాయా? ప్రజలే ఆలోచించాలి

చైనావారు గడ్డిపోచయినా మొలవని ప్రాంతం కొరకు భారత దేశంలో తగాదా పుంచుకొన్నారు. దీనివల్ల దేశంలోని కమ్యూనిస్టు వ్యతిరేకులు బలపడలేదా? చేశాన్ని రక్షించడానికి మేము పుచ్చినాము కాంగ్రెసు ప్రభుత్వం జాతిని అన్ వెనకతప్పుకొనడానికి తొడ్పడలేదా. ఈ విషయంలో చైనా జాతీయ తప్పిదం చేసింది అని అనడంలో తప్పేముంది? ఇది మార్క్సిజానికి ఎలా విరుద్ధం? చైనా తప్పు చేసింది అని నేనంటే వారికి కోపం. నన్ను రివిజనిస్టు అంటారు. అంతర్జాతీయత లోపించింది అంటారు. వారు వారి పత్రికలు రష్యా అర్థికవిధానాన్నే దుమ్మెత్తిపోయవచ్చు. అది మాత్రం తప్పుకాదా?

ఇక భారతదేశంలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా తుపాకిబట్టి పోరాడింది కమ్యూనిస్టు పార్టీ. వందల వేలసంఖ్యతో మెరికలెలాంటి కమ్యూనిస్టులనుపోగొట్టుకొన్నాము. 1955 లో కాంగ్రెస్‌తో ఎన్నికల పోరాటం చేసినాము ప్రయోజనం లేకపోయింది. కాంగ్రెస్‌బలాన్ని సన్నగిల్లచేయలేకపోయినాము. దీని వల్ల కాంగ్రెసు వెనకాల గణనీయమైన సంఖ్యలో జనం వున్నారు అనేది తేలిపోయింది. ప్రతి ప్రతి పక్షాలకు ఒక కోటి ఓట్లు వస్తే కాంగ్రెసుకు 5 కోట్ల ఓట్లు వచ్చినాయి. కాబట్టి ఓడికలో పనిచేసే కాంగ్రెస్ వెనకాల గల జనాన్ని కూడా మనంరాబట్టాలి, అప్పుడే దేశంలో రైతు కూలీ రాజ్యం యేర్పడుతుంది. సమ్మెలు, సత్యాగ్రహాలలో గాని యితర పోరాటాలలో గాని కాంగ్రెసు వెనకాలి జనాన్నికూడా కూడగట్టాలి, తద్వారా కాంగ్రెసును గద్దెదించాలి.

ఇలా మేము చేపట్టిన మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ వారు ఒప్పరూరు. మరి యేమార్గం ద్వారా కాంగ్రెసును ఎదగొట్టుతారో వారికే తెలియాలి. తప్పుదారిపట్టిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు తమ తప్పిదాన్ని సరిదిద్దుకొని ప్రతిపక్షకు ప్రాకులాడక బక్కతనకు కృషి చేసి కాంగ్రెసును దెబ్బకొట్టడానికి దేశంలో రైతుకూలీ రాజ్యస్థాపనకు మార్గం సులభం చేయడానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తున్నాను."

తరువాత తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నిజాం అలీగారు మాట్లాడుతూ. తన జైలు అనుభవాలను, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సోవియట్ వ్యతిరేకపార్టీగా యెలా తయారైనదీ తాను ఆ పార్టీనుండి తెగతెంపులు చేసుకోనడానికి కారణాలను, యితర స్థానిక విషయాలను వివరించినారు. (వి. ని.)

శ్రీ మిహిర్ సేన్ మద్రాసు ప్రయాణం

భారత-సింహళాల మధ్య హిందూ మహాసముద్రం ఈదడానికి

కలకత్తా. మార్చి 27

1958 సెప్టెంబరులో ఇంగ్లీషు ఛానల్‌ను ఈదిన ప్రథమ భారతీయుడు శ్రీ మిహిర్ సేన్ రామేశ్వరం సమీపంలోని మండపం వద్ద నుండి భారత-సింహళం మధ్యహిందూ మహాసముద్రం ఈదడానికి నేడిక్కడ నుండి మద్రాసుకు బయలుదేరి వెళ్ళారు. ఇక్కడ భారత - సింహళమధ్య సముద్ర దూరం 30 మైళ్ళు. వాతావరణం, సముద్రపు అటుపోట్లపరిస్థితులపై ఆధారపడి ఈనెల 30 నుండి ఏప్రిల్ 7 వ తేదీ మధ్య శ్రీ మిహిర్ సేన్ హిందూమహాసముద్రం ఈదుతాడు

భారత ఎలక్ట్రానిక్స్ నికరలాభం రు 93.59 లక్షలు

బెంగుళూరు. మార్చి 26

ప్రభుత్వ ఆధ్వర్యాన నడుస్తున్న భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెంగుళూరు) 1964-65 సంవత్సరంలో రు. 93.59 లక్షల నికర లాభం సంపాదించినట్లు నేడు ఒక ప్రకటన ద్వారా తెలియ వచ్చింది.

అంతకుముందు సంవత్సరం నికరలాభం 53.61 లక్షలు. పెట్టుబడిపై లాభం రు 26.06 లక్షలు.

ఈ సంస్థ ప్రారంభ దినాలలో దీని పుట్టిక శక్తి రు. 4.21 కోట్లు కాగా, ఈ సంవత్సరం పుట్టిక రు 9 కోట్లు.

మద్రాసు శాసన సభలో కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

మద్రాసు. మార్చి 29

తిరువిజిల్లా, పుళకోట్టాయ్ ప్రాంతం తమిళనాడులో సాగుదార్ల ఇబ్బందుల పరిష్కారానికి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అసంతృప్తికరంగా వుంటున్నవని తాము ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని నిరాకరించినందుకు నిరసనగా మద్రాసు శాసనసభనుండి కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ ఎమ్. కల్యాణసుందరం, శ్రీ ఎ. కె. సుబ్బయ్య వాకౌట్ చేశారు.

వైతులు ఇక్కడ్లను తొలగించడానికి ప్రభుత్వం చేయు చిరుచేష్టలు చేస్తున్నదని భక్త వత్సలం ప్రకటించారు.

రిపబ్లికన్‌పార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యులు శ్రీ బి. పి. మౌర్య పార్లమెంటు సంయుక్త సోషలిస్టుపార్టీ గ్రూపులో చేరారని తెలియవచ్చింది.

ఎక్స్‌కార్టు కంపెనీ సప్లయిచేసిన ఎక్స్‌రే యంత్రాలు

విరిగిపోవడంలేదని మంత్రి ప్రకటన

హైద్రాబాదు, మార్చి 28

రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రులలో నెలకొల్పడానికి వీలుగా ఎక్కువసంఖ్యలో ఎక్స్‌రే యంత్రాలకు. కేంద్రప్రభుత్వస్టోర్సు శాఖద్వారా రేడియాలజిస్టులకమిటీ ఎన్నిక చేసిన సమానాలో ఎక్స్‌రే యంత్రాలను ప్రభుత్వం ఆర్డరిచ్చిందని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానంగా ఆరోగ్యమంత్రి శ్రీ పై. శివరామప్రసాద్ అసెంబ్లీలో సమాధానం చెప్పారు. వాటికి పెండ్లి పిలిపించినవీ, ఎస్కార్ట్సు కంపెనీ తక్కువ కొటేషను యిచ్చినందున ఆ కంపెనీకే ఆర్డరు యివ్వబడిందని చెప్పారు.

ఆ కంపెనీ ఎక్స్‌రే యంత్రం సప్లయి చేసిన తర్వాత, సబ్‌కమిటీ వాటిని పరిశీలించి తాము నిర్ణయించిన ప్రకారం వుందని సంతృప్తి ప్రకటించిందని మంత్రి చెప్పారు.

విశాఖపట్టణం, కర్నూలు ఆసుపత్రులకు పై కంపెనీ సప్లయి చేసిన ఎక్స్‌రేయంత్రాలు తరచు విరిగి పోతున్నాయనీ, ఎస్కార్ట్సు కంపెనీని మైనారిటీ, మహారాష్ట్ర ప్రభుత్వాలు బ్లాక్‌లిస్టులో ఎక్కించాయనీ, పై విషయాలు ప్రభుత్వానికి తెలియచేసు బడ్డాయనీ తెలిసిందని, ఆ సమాచారం నిజం మేనా అని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అనుబంధ ప్రశ్న వేశారు.

యంత్రాలు విరిగిపోడం, యంత్రంలోని లోపంవల్ల కాకపోవచ్చునని, ఆయంత్రాన్ని ఉపయోగించడంలోకూడా లోపం వుండవచ్చునని మంత్రి సమాధానం చెప్పారు. వివిధ ఆసుపత్రులలోని రేడియాలజిస్టులతో కమిటీ నెలకొల్పబడిందనీ, వారు ఎక్స్‌రే యంత్రాల తయారీ పట్ల సంతృప్తి వెల్లడించారనీ, ఆ కమిటీ అభిప్రాయం తెలియజేసిన తర్వాత ప్రభుత్వానికి తక్కువ టెండరు అంగీకరి దగు తప్ప మార్గాంతరం లేదని చెప్పారు.

ఇతర రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి బ్లాక్‌లిస్టులలో వుంటోలేకోతెలుసుకోవలసివచ్చే, పై కంపెనీ పెట్టిన టెండరును, ఆ కంపెనీ తయారు చేసిన ఎక్స్‌రే యంత్రాన్నిసిఫారసు చేయవలసిందిగా రేడియాలజిస్టులతో కమిటీపైకొందరచేయడం, ఒత్తిడి పెట్టడం యథార్థంకాదా? అని శ్రీ శ్రీకృష్ణ మరో అనుబంధప్రశ్న వేశారు.

కమిటీ ఆ కంపెనీ యంత్రాలను సిఫారసు చేసిందనీ. పనరాష్ట్రాలలో ఆ కంపెనీ బ్లాక్‌లిస్టులో లేనీ మంత్రి సమాధానం చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలు వెయ్యబోతుండగా, ముఖ్యమంత్రి కలగజేసుకుని ప్రభుత్వం రెండు నియమాలను ఆధారంగా తీసుకుంటుందనీ, తక్కువరేటు, ఎక్స్‌రే యంత్రాలను కొనడంలోనూ నియమించబడిన నిపుణులకమిటీ ఎక్స్‌రే యంత్రాల తయారీ పట్ల సంతృప్తి ప్రకటించి, చేసిన సిఫారసులను ప్రభుత్వం దృష్టితో పెట్టుకుందని అన్నారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం తక్షణం రాజీనామా ఇవ్వాలి

సంయుక్త సోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల డిమాండ్

రాయపూర్. మార్చి 27

బస్తర్‌లో జరిగిన కల్లోలాలను పురస్కరించుకొని మధ్యప్రదేశ్ మంత్రివర్గం తక్షణం రాజీనామా యివ్వాలని, భస్తర్ జిల్లా ప్రాంతాలలోని సంయుక్తసోషలిస్టు, కమ్యూనిస్టునాయకులు నేడు డిమాండ్ చేశారు.

కీ॥ శే॥ ప్రవీర చంద్రభంజ్‌దేవ్ రాజప్రాసాదంలో కూడిన అదిమజాతి ప్రజలపై పోలీసులు కాల్పులజరిపిన సంఘటనపై నిష్పాక్షికమైన దర్యాప్తు సాగేందుకు అనువైనదని, జగ్దల్‌పూర్‌లోని అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

బస్తర్ ప్రాంతంలో పోలీసులు కాల్పులు జరిపి భంజ్‌దేవ్‌తోసహా అనేకమంది ఆదివాసులను కాల్చి చంపటం "కాలాలని చేసిన దారుణమైన హత్యాకాండ" అని కమ్యూనిస్టు నాయకులు తమ ప్రకటనలో నిరసించారు.

బస్తర్ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని యస్. యస్.పి. నాయకులు తమ ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఛత్తీస్‌ఘర్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుధీరమూర్ ముఖర్జీ, రాయపూర్‌జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సంగమమూర్ ఛత్తీస్‌ఘర్ కమ్యూనిస్టు ప్రాంతీయ కమిటీసభ్యులు శ్రీ మిశ్రాక్ హుస్సేన్‌లు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, బస్తర్‌ప్రాంత ఎమ్మెల్యేనీ, నాగభూషణ్ మిశ్రా జిల్లా పరిషత్‌లోపార్టీ నిన్న విధాన సభలో ప్రకటన చేసినందుకు వారు తమ ప్రకటనలో నిరసన తెలిపారు. బస్తరు ప్రాంతంలోని ఆదివాసుల దేశభక్తినిశంకించరాదని వీరున్నస్పష్టంచేశారు.

జనసంఘాయకులు చేసిన ప్రకటనలో బస్తరులో జరిగిన కాల్పులు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పరిపాలన నైతికపతనానికి ఎలాకొత్త అని పేర్కొన్నారు.

కేరళకు మద్రాసునుంచి విద్యుత్ సప్లయి

మద్రాసు మార్చి 28

కేరళకు విద్యుత్ సప్లయి చేయటానికి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించారని కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్. రావ్ నేడిక్కడ ప్రకటించారు.

దేశంలో ఏర్పడిన విద్యుత్ కొరతను గురించి పరిశీలించడానికి ఆ రాష్ట్రం వెళుతూ అయన మద్రాసులో ఆగారు.

ఆంధ్రలో రామగుండంప్రాజెక్టును వదలకానీ, కొత్తగూడెం కేంద్రంలో అదనంగా పనో యూనిటు నెలకొల్పాలని కేంద్రం నిర్ణయించిందన్నారు.

మూలిగే నక్కమీద తాటికాయ

అసలే విద్యుత్‌కొరతతో కేరళరాష్ట్రంలో పరిశ్రమలు మూతబడి, వేలాది కార్మికులు నిరుద్యోగానికి గురికావటం, ఉత్పత్తి దెబ్బతింటూ వుండగా, వచ్చేనెల ప్రారంభంలో ఉత్పత్తి ప్రారంభిస్తుందనుకున్న ఒక హైడ్రోఎలక్ట్రిక్ కేంద్రంలో ఉత్పత్తి ప్రారంభం వాయిదా పడింది.

మొన్న ఈ కేంద్రంలో ట్రయల్‌కోసం పనిప్రారంభించే సరికి ఒక జెనరేటర్ కాలిపోయింది. దానిని తిరిగి ఏర్పాటుచేయటానికి ఒక నెలపడుతుంది.

పాకిస్తాన్‌లో పరికొందరు ప్రతిపక్షనాయకుల అరెస్టు

పెషావర్, మార్చి 27

దేశంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పవలసిన అవసరం వున్నదని ఆందోళన సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు చెందిన 7 గురు ప్రముఖుల్ని పెషావర్‌లో నేడు పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది.

రక్షణమంత్రిని ఈఅరెస్టులుజరిగాయి. గతవారం లాహోర్‌లో నలుగురు ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేశారు.

అమెరికాకు ఇందిరాగాంధి ఆగమనం

లాంగ్లే (వర్జీనియా) మార్చి 27

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా పర్యటనార్థం నేడిక్కడికి చేరుకున్నారు. అమెరికాలో ఆమె ఆరురోజులుంటారు

భారతదేశ, అమెరికా ఆర్థిక సహాయం, ఇతర అంశాలనుగురించి ప్రెసిడెంట్‌తో చర్చలు జరుపుతారు.

ఈరోజు పారిస్‌నుంచి ప్రత్యేకవిమానంలో శ్రీమతి గాంధి లాంగ్లీ విమానాశ్రయంలో దిగారు.

వెంటనే వైస్‌ప్రెసిడెంట్ హెచ్‌హెచ్‌తో బయలుదేరివెళ్ళారు. రేపుదయం శ్రీమతి గాంధి వాషింగ్టన్ వెళతారు.

జాన్సన్‌తో తాజాగా చర్చలు ప్రపంచశాంతికి తోడ్పడగలవని ఆమె పత్రికలవారితో అన్నారు.

ఆహారధాన్యాల దీర్ఘకాల సప్లయి విషయమై శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా నాయకులనుండి హామీ కోరగలరని తెలుస్తోంది.

పరీక్షల బహిష్కరణకు బెంగాల్ కళాశాలల అధ్యాపకుల నిర్ణయం

కలకత్తా మార్చి 27

క్రమబద్ధమయిన పే స్కేళ్ళను నిర్ణయించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ కళాశాలల, యూనివర్శిటీల అధ్యాపకులు తమ ఆందోళనను కొనసాగించాలని, పరీక్షలను బహిష్కరించాలనే నిర్ణయాన్ని అమలు జరపాలని నిర్ణయించుకున్నారు.

కేంద్ర ప్రభుత్వానికి మెమోరాండాలు, రాయబారాలు పంపినా, ఎటువంటి ప్రయోజనం కన్పించలేదని అంచనా వేసిన బహిష్కరణ నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిన అవసరం లేదని ఈ రోజు జరిగిన యూనియన్ అత్యవసర జనరల్‌బాడీ సమావేశం తీర్మానించింది.

లెక్చరర్లకు రు350-750 డిమాన్స్ట్రేటర్స్, ట్యూటర్స్‌కు రు 250-750 స్కేల్స్‌గా నిర్ణయించాలని, అలాగే వివిధ తరగతుల ఉపాధ్యాయులకు ఖచ్చితమైనక్రమబద్ధమైన స్కేళ్ళు నిర్ణయించాలని జనరల్‌బాడీ డిమాండు చేసింది.

నిజాం సాగర్ ఉద్యోగుల వేతనాల సమస్య

1959 ప్రభుత్వ ఉత్తర్వును అమలు పరుస్తామని మంత్రి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 27

శ్రీ కె. రామచంద్రారెడ్డి (వ్రస్తు. రాష్ట్ర వ్యవసాయమంత్రి) ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో సమాధానం చెబుతూ, నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల విషయంలో, 1959 జూన్ 24 న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం ఉద్యోగుల వేతనాలను నిర్ణయించడం జరుగుతుందని, ఆ ఉత్తర్వును సక్రమంగా అమలు జరుపుతామని ఇరిగేషన్ వద్దపై చర్చ జరిగినపుడు హామీ ఇచ్చానని చెప్పారు. అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రస్తుత వేతనాలను పాలేకు నగానక రూపాయల్లో చెల్లించవలసినదిగా ఉత్తర్వు లిచ్చామని అన్నారు. ఈ విషయం గత 6 సంవత్సరాలు పెండింగ్‌లో వున్నదని, హమీల్లోగాక రూపాయల్లో వేతనాలను చెల్లించే టప్పుడు వచ్చే తేడాను కార్మికులకు చెల్లిస్తారా అని శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నించగా ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు.

రిసాయనిక ఎరువులను బ్లాక్‌మార్కెట్ చేస్తున్నవారిపై సత్వరం గట్టి చర్యలు గైకొనేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాల ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని కోరామని వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ చెప్పారు.

ప్రస్తుతం అమలులో వున్న కొన్ని నిబంధనలు పల్లెలా. బ్లాక్‌మార్కెట్ దాడులపై చర్యలు గైకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పరిమితమైన అధికారాలు మాత్రమే ఉన్నందువల్లనూ, బ్లాక్‌మార్కెట్ దాడులపై వెన్వెంటనే తీవ్రచర్యలు గైకొనటానికి వీల్లేకపోయినదని చెప్పారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె.గోవిందరావు మరికొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 1965 లో 124 బ్లాక్‌మార్కెట్ కేసులు ప్రభుత్వ దృష్టికి వచ్చాయనీ, వాటిలో 9 కేసులలో చర్యలు గైకొనటం జరిగిందనిచెప్పారు. మరో 25 కేసులలో తగు చర్యలు గైకొని ఉద్యోగులకు నోటీసులు పంపారు. 21 కేసులలో ఎట్టి చర్య అవసరంలేదని భావించారు. 69 కేసులలో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగుతున్నాయి.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ కేసులు ప్రధానంగా వ్యాపారులు, కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకుకూడా చెందినట్టివి అని అన్నారు.

ఏదో కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు సంబంధించి పిర్యాదులు వచ్చాయనీ, ఆ సొసైటీలలోని వ్యక్తుల పేర్లు, బ్లాక్ మార్కెట్ స్వభావం, ఎంత మొత్తాలు బ్లాక్ మార్కెట్ చేయబడ్డాయి మొదలైన వివరాలతో సహా లు ప్రస్తావిస్తే. ఆ సమాచారం తనవద్ద లేదని మంత్రి అన్నారు.

డిప్యూటీ స్పీకర్ అదేశుపారం ఆ వివరాలను తర్వాత వెల్లడించడానికి మంత్రి అంగీకరించారు.

శ్రీయుతులు వంకా సత్యనారాయణ, డి. సీతారామయ్యల ప్రశ్నలకు సమాధానమిస్తూ, పావురాలగుట్టకూడా వంటలు లేని కరువుప్రాంతాలలో 20లక్షలమంది బాలబాలికలకు పాలపొడి పంపబడుతుందని అన్నారు. పాలపొడి వంటి బాధ్యత జిల్లా కలెక్టరుకు అప్పగించబడింది. అయితే ఈ పంపిణీ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు తనిఖీ చేస్తాయని ఆయన చెప్పారు.

మొదటగా అనంతపురం, చిత్తూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో పాలపొడిపంపబడుతుందని అన్నారు.

ఈ ప్రాంతాలలో పేద ప్రజలకు గోధుమలుకూడా పంపబడుతాయని. ఆయా జిల్లాలలో కరువుప్రాంతాల విద్యార్థులు, కరువుపనిపైన జనాభా, బాలబాలికల సంఖ్యలనుబట్టి కోటాలను నిర్ణయించటం జరుగుతుందని చెప్పారు. ఇదేకా అనంగా పాల